జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :223 పేజీలు 8 వెల : 5 శనివారం 23 మే 2026

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను
జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ UM TV
Contact : 94401 40418, 63038 17489

తిరుమలలో భక్తుల రద్దీ

అభిషేకసేవలో సామాన్యులకు దర్శనం

ఆస్కార్ స్థాయి నటుడు జగన్

తల్లిని, చెల్లిని గెంటేసిన మహానుభావుడు రాజకీయం కోసం కుట్రలు, నాటకాలు అలవాటు మంత్రి లోకేశ్ ఘాటు విమర్శలు

అమరావతి: మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అద్భుత నటుడని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. సినిమాల్లో నటిస్తే జగన్‌కు కచ్చితంగా ఆస్కార్ అవార్డ్ వస్తుందని ఎద్దేవా చేశారు. ఆస్తి కోసం సొంత తల్లి, చెల్లిని బయటకు గెంటేశారని.. ఇంకో చెల్లి తండ్రిని చంపి అన్యాయం చేశారంటూ మంత్రి ఆరోపించారు. సొంత జిల్లా ప్రజలను మోసం చేశారని.. సొంత బాబాయిని లేపేసి నెపం టీడీపీపై నెట్టారని మండిపడ్డారు. వైఎస్ఆర్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో లోకేశ్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. వైఎస్ వివేకాది గుండెపోటు కాదని.. గొడ్డలి పోటు అంటూ ఆరోపణలు గుప్పించారు. గతంలో జగన్ కోడికత్తి, గులకరాయి డ్రామాలు చూశామని.. మొన్న కడపలోనూ అలాంటి కుట్రే జరిగిందన్నారు. మతాల మధ్య చిచ్చుపెట్టాలని చూశారని.. తప్పు చేసిన ఎవరినీ వదిలిపెట్టేది లేదని మంత్రి లోకేశ్ హెచ్చరించారు. రప్పా, రప్పా అంటే భయపడేవారు ఎవరూ లేరని.. మీ నాయకుడిని, వారి తండ్రినీ చూశామని వైసీపీ కార్యకర్తలకు చురకలు అంటించారు. ప్పా, రప్పాకు ఎండ్ కార్డ్ వేసే బాధ్యత తనదంటూ మంత్రి లోకేశ్ తేల్చి చెప్పారు. రెడ్ బుక్ అంటేనే భయపడుతున్నారని.. చివరకు ఎర్ర కారు చూసినా బెదిరిపోతున్నారని వైసీపీ నేతలపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జగన్ రెడ్డి వారంలో ఒక రోజు మాత్రమే ఏపీలో ఉంటున్నారని.. మూడు రోజులు బెంగళూరులో, మరో మూడు రోజులు హైదరాబాద్‌లో ఉంటున్నారని లోకేశ్ తెలిపారు. జగన్‌కు సీసీడీ (క్రెడిట్ చోరీ డిజార్డర్) వ్యాధి ఉందని.. వైసీపీ కుట్రలపై అందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సందర్భంగా గండికోట నిర్వాసితులకు న్యాయం చేస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో జమ్మలమడుగుకు అనేక పరిశ్రమలు

వస్తాయని తెలిపారు. రాయలసీమ స్టీల్ ఎ÷-లాంట్‌ను 2029 నాటికి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కష్టకాలంలో పసుపుజెండాకు అండగా నిలబడిన వ్యక్తి భూపేశ్ రెడ్డి అని మంత్రి ప్రశంసించారు. ఆయనకు మాటలు తక్కువ.. చేతలు ఎక్కువని కొనియాడారు. జమ్మలమడుగు జోష్ అదిరిపోయిందని.. గండికోటను, టీడీపీని ఎవరూ టచ్ చేయలేరని మంత్రి లోకేశ్ తేల్చి చెప్పారు.

2లో..

పదేపదే కొందరికే రిజర్వేషన్లు ఇస్తే ఎలా

మిగతా వారికి కూడా ఈప్రయోజనం అందవద్దా

కొందరికే రిజర్వేషన్లు దక్కితే మిగతా ప్రజలు ఏం కాను

ఇలా అయితే దేశంలో రిజర్వేషన్ల నుంచి బయటపడేనా

ఐఎఎస్ తల్లిదండ్రుల పిల్లలకు రిజర్వేషన్లు అవసరమా

సుప్రీం ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు

నీచ రాజకీయాలు జగన్‌కు అలవాటే

తండ్రి శవం ఉండానే సిఎం కోసం పైరవీ

ఐదేళ్ల పాలనలో ఎపిని భ్రష్టు పట్టించిన ఘనుడు

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శలు

2.5 కోట్ల విత్తన బంతుల పంపిణీ



అటవీశాఖకు టార్గెట్ విధించిన డిప్యూటి సిఎం

ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖపై పవన్ కల్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జూన్ నెలలో నిర్వహించనున్న విత్తన బంతుల (సీడ్ బాల్స్) తయారీ కార్యక్రమంపై అధికారులకు ఆయన దిశానిర్దేశర చేశారు.

2లో..

మలేషియాలో 6న తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

ముఖ్య అతిథిగా హాజరు కానున్న కెటిఆర్

బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

సచివాలయం వద్ద ధర్నా.. కవిత అరెస్ట్

హైదరాబాద్: ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ తెలంగాణ జాగృతి సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సచివాలయం వద్ద ధర్నా చేశారు. వరి ధాన్యం రోడ్డుపై పోసి నిరసన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను చిన్న చూపు చూస్తోందని.. అన్నదాతలను అరిగోసలు పెడుతోందని ఆరోపించారు. తెలంగాణ రైతుల గోస ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి తెలియాలనే సచివాలయం ఎదుట ధర్నా చేపట్టినట్లు తెలిపారు. రెండున్నర ఏళ్లలో వ్యవసాయ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి ఒక్కసారి కూడా సమీక్ష చేయలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో కల్లాల్లో ఉన్న ధాన్యంతో పాటు జొన్నలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కవితతోపాటు ఆ పార్టీ కార్యకర్తలను అరెస్టు చేసిన పోలీసులు ఫలక్‌నుమా పీఎస్‌కు తరలించారు.

జూలై నుంచే అందుబాటులోకి భోగాపురం అక్కడి నుంచే విమాన సర్వీసుల రాకపోకలు

2లో..

24 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల

షెడ్యూల్ విడుదల

జూన్ 1న నోటిఫికేషన్, నామినేషన్ల దాఖలుకు జూన్ 8 చివరి తేదీ. 9న నామినేషన్ల పరిశీలన. నామినేషన్ల ఉపసంహరణకు జూన్ 11 వరకు గడువు తేదీగా ఈసీ ప్రకటించింది.



2లో..

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

పదేపదే కొందరికే రిజర్వేషన్లు ఇస్తే ఎలా

న్యూఢిల్లీ: రిజర్వేషన్లపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. కొందరే వీటిని పదేపదే అనుభవించడం ద్వారా మిగతావారికి అడ్డుపడుతున్నారని అభిప్రాయపడింది. గతంలో సిజెఐగా పనిచేసిన బిఆర్ గవాయ్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. తాజాగా ఇప్పుడు సుప్రీం ధర్మాసనం కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసింది. వెనుకబడిన తరగతుల్లోని ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన కుటుంబాల పిల్లలకు రిజర్వేషన్ ప్రయోజనాలను కొనసాగించాలని కోరడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉన్నత స్థితికి చేరుకున్న కుటుంబాలు పదేపదే రిజర్వేషన్ ప్రయోజనాలు పొందడంపై ఆందోళన వ్యక్తం చేసింది.దేశంలో రిజర్వేషన్ల ఫలాలు అందుకొని సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరిన కుటుంబాలు.. తరతరాలుగా అదే కోటాను కోరుకోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'తల్లిదండ్రులు ఇద్దరూ ఐఏఎస్ అధికారులై, ప్రభుత్వ సర్వీసుల్లో ఉంటూ పూర్తి స్థాయిలో స్థిరపడినప్పుడు, ఇక వారి పిల్లలకు రిజర్వేషన్ల కోటా ఎందుకని అత్యున్నత న్యాయస్థానం సంచలన ప్రశ్నలు సంధించింది. వెనుకబడిన వర్గాల్లోని 'క్రీమీలేయర్' పరిమితులు, రిజర్వేషన్ల మినహాయింపులపై దాఖలైన పిటిషన్లను విచారించిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న మాట్లాడుతూ.. విద్య, ఆర్థిక సాధికారత ద్వారా సమాజంలో ఒక స్థాయి లభిస్తుందని పేర్కొన్నారు. 'రిజర్వేషన్ల ద్వారా ఒకసారి ఉన్నత స్థాయికి చేరుకున్నాక కూడా, మళ్లీ వారి పిల్లల కోసం కోటాను ఆశించడం సరికాదు. ఇలాగైతే మనం రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి ఎప్పటికీ బయటపడలేం. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాల్సి ఉందని వ్యాఖ్యానించారు. ఒక వ్యక్తి సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉండవచ్చని.. కానీ, రిజర్వేషన్ల ప్రయోజనం పొంది తల్లిదండ్రులు ఉన్నత స్థానాలకు వెళ్లినప్పుడు వారి పిల్లల పరిస్థితి మారుతుందని, ఇక్కడ ఒక సమతుల్యత అవసరమని కోర్టు స్పష్టం చేసింది. ఒకే కుటుంబంలో ఉన్నత వర్గాలే అన్ని అవకాశాలను చేజిక్కించు కుంటే, అదే వర్గంలోని అత్యంత వెనుకబడిన పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. రిజర్వేషన్ల ఫలాలు కేవలం కొందరికే పరిమితం కాకుండా, సమాజంలో కిందిస్థాయిలో ఉన్న చివరి వ్యక్తికి కూడా అందాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుతం ఓబీసీలకే పరిమితమైన 'క్రీమీ లేయర్' నిబంధనలను, మరింత శాస్త్రీయంగా అమలు చేయడంపై న్యాయస్థానం దృష్టి సారించింది. 1992 నాటి చారిత్రాత్మక 'ఇంద్ర సాహ్నీ' కేసులో సుప్రీంకోర్టు ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లను సమర్థిస్తూనే, వారిలో 'క్రీమీలేయర్' వర్గాలను మినహాయించాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం వార్షిక ఆదాయం రూ. 8 లక్షలు దాటిన వారితో పాటు.. ఉన్నత రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు, ఐఏఎస్, ఐపీఎస్ వంటి సీనియర్ బ్యూరోక్రాట్లు, మిలిటరీలో టాప్ ఆఫీసర్ల పిల్లలను ఆదాయంతో సంబంధం లేకుండా క్రీమీలేయర్ కింద పరిగణించి కోటా నుంచి మినహాయిస్తున్నారు. అయితే, ఈ మినహాయింపులను సవాల్ చేస్తూ కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఇక, ఈ కేసులో సుప్రీంకోర్టు.. కేంద్ర ప్రభుత్వానికి, ఇతర
సంబంధిత వర్గాలకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

మలేషియాలో 6న తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

హైదరాబాద్:మలేషియా తెలంగాణ అసోసియేషన్, బీఆర్ఎస్ మలేషియా సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 6 న కౌలాలంపూర్‌లో జరిగే తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ రామారావు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమ బ్రోచర్‌ను మాజీ మంత్రి ,ఎమ్మెల్యే జి .జగదీశ్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా కేసీఆర్ పేరును గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ లేని లోటు రెండున్నర ఏండ్లుగా కనిపిస్తుందని వెల్లడించారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయలేక పోతుందని, కేసీఆర్ ఇచ్చిన పథకాలనూ ఇవ్వలేక పోతుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోయామని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. అమెరికా దేశ చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో గతంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు డల్లాస్‌లో జరిగాయని వివరించారు. దేశంలో బీజేపీ పాలనలో చిన్న పిల్లలకు రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న పిల్లలపై అఘాయిత్యాలు చేస్తున్న నిందితులను పట్టుకునే శక్తి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ఆరోపించారు. ఖరీఫ్ సీజన్ త్వరలో ప్రారంభమవుతుందని, రైతులకు విత్తనాలు ,ఎరువులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదని అన్నారు. రేవంత్ రెడ్డి పాత గురువు, చీకటి గురువు చెప్పినట్లు రైతులను వ్యవసాయానికి దూరం చేస్తున్నారని మండిపడ్డారు .రైతాంగాన్ని ముంచి వ్యవసాయ సబ్సిడీలు దోచుకోవాలనే ఆలోచన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదని అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఏం జరిగిన ట్వీట్ చేసే రాహుల్ గాంధీ తెలంగాణలో మైనర్ బాలిక ఘటన పై ఎందుకు ట్వీట్ చేయ లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ ప్రజలకు , మహిళలకు శ్రీరామ రక్ష అని అన్నారు .ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సెల్ ప్రెసిడెంట్ మహేష్ బిగాల, మైటా ప్రెసిడెంట్ తిరుపతి,ఉమెన్స్ వింగ్ సుప్రియ, బీఆర్ఎస్ మలేసియా ప్రెసిడెంట్ చిట్టీ బాబు, శివ, రాష్ట్ర నాయకులు నరసింహ రెడ్డి, నంద్యాల దయాకర్ రెడ్డి, ధర్మేందర్ రెడ్డి, పడాల సతీష్, రవి యాదవ్ పాల్గొన్నారు.

ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ వ్యాపారం

హైదరాబాద్: బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న మాజీ మంత్రి.. కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఫార్మా సిటీకి మాత్రమే కేంద్ర పర్యావరణశాఖ అనుమతి ఇచ్చిందని తెలిపారు. డీవియేషన్ ఉంటే రైతుల భూములు వెనక్కి ఇవ్వాలని చట్టంలో ఉందని వెల్లడించారు. ఫార్మా సిటీని కొనసాగిస్తామని ఓ వైపు కోర్టుకు చెబుతూ.. రేవంత్ ప్రభుత్వం జిమ్మిక్కు చేస్తోందని విమర్శించారు. ఫార్మా సిటీ వస్తే దానికి అనుబంధంగా కనీస సౌకర్యాలు ఎడ్యుకేషన్, హౌసింగ్ రావాలని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. 75శాతం ఫార్మా సిటీ ఉండి... మిగతా 25శాతం మిగతావి ఉండాలని అన్నారు. కానీ..75శాతం మిగతా వ్యాపారం చేసి.. కేవలం 25శాతమే ఫార్మా వచ్చేలా చేస్తున్నారని విమర్శించారు. ఇది చట్ట ప్రకారం చెల్లదన్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో కాంగ్రెస్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని మాజీ మంత్రి ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని.. ఫార్మా సిటీని రీస్టోర్ చేస్తామని స్పష్టం చేశారు. 'ఇది నా మాట కాదు.. పార్లమెంట్ చట్టం. ఫార్మా సిటీ వస్తే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని మేము ప్రారంభించాం. మన దగ్గర నుంచి ఒక్క ఫార్మా కంపెనీ బయటికి వెళ్లొద్దని చేశాం. ఇప్పటికే రెండున్నరేళ్లు గడిచిపోయింది. లాస్ట్ వన్ ఇయర్ ఎలక్షన్ ఉంటుంది. రేవంత్ సర్కార్ ఏమీ చేయలేదు. భూములు పంచి పెడితే బ్యాక్ ఎండ్ ఏదో లబ్ది పొందాలని ఎ÷-÷-లాన్ చేశారు. ఫార్మా సిటీ అభివృద్ధి చెందితే బీఆర్ఎస్‌కు పేరు వస్తుందని ఇలా చేశారు. ఉన్నది ఉన్నట్టుగా అక్కడ ఫార్మా సిటీనే వస్తుంది' అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

హైదరాబాద్: సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మహిళా సాధికారత, మూసీ పునరుజ్జీవంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతలను ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శుక్రవారం మహాత్మాజ్యోతి రావు పూలే ప్రజాభవన్ లో జరిగిన 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ బ్యాంకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ దాన కిషోర్, ÷నాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ÷నాన్స్ - ఎ÷-లానింగ్ సెక్రెటరీ గౌరవ్ ఉప్పల్, ఆర్బీఐ రీజనల్ డైరెక్టర్ చిన్మయ మోహన్, ఎస్బీఐ సీజీఎం నీలేష్ ద్వివేది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 20147 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని డిప్యూటీ సీఎం స్పష్టంగా చెప్పారు. రాష్ట్రంలో బ్యాంకుల మొత్తం డిపాజిట్లు దాదాపు రూ.9.43 లక్షల కోట్లకు చేరుకోవడం, అడ్వాన్సులు రూ.12.34 లక్షల కోట్లకు చేరుకోవడం గొప్ప విషయమని చెప్పారు. రాష్ట్రం 130.78 శాతం క్రెడిట్–డిపాజిట్ నిష్పత్తితో ముందుకు సాగడం అద్వితీయ విషయని ఆయన చెప్పారు. వ్యవసాయ రుణాల విషయంలో లక్ష్యాలను మించి బ్యాంకులు రుణాలు ఇవ్వడం సంతోషకరమని అన్నారు. రూ.1,65,297 కోట్ల లక్ష్యానికి గాను రూ.1,68,401 కోట్ల వ్యవసాయ రుణాలు పంపిణీ చేసి 101.88 శాతం సాధించడం గర్వించదగ్గ విషయంగా చెప్పారు. వ్యవసాయం తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. రైతులు, పాడి రైతులు, మత్స్యకారులు మరియు అనుబంధ రంగాలకు కిసాన్ క్రెడిట్ కార్డు సహా వివిధ పథకాల ద్వారా బ్యాంకులు అందిస్తున్న మద్దతు అభినందనీయం అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం పారిశ్రామిక రంగంలో దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటని డిప్యూటీ సీఎం చెప్పారు. ఈ నేపథ్యంలో బ్యాంకులు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, మహిళ, దళిత, గిరిజన యువ పారిశ్రామికవేత్తలకు రుణాల పంపిణీపై బ్యాంకులు మరింత దృష్టి పెట్టాలని అన్నారు. విద్యార్థులకు ఇచ్చే రుణాల విషయంలో బ్యాంకులు మరింత సానుకూల దృక్పథంతో ముందుకు రావాలని ఆయన చెప్పారు. విద్యార్థులకు ఇచ్చే రుణాలు యువతపై మనం పెట్టే భవిష్యత్ పెట్టుబడి అని ఆయన చెప్పారు. సంక్షేమం–అభివృద్ధి రెండింటిని జోడెద్దులుగా పరుగులు తీయగలవని ప్రజాప్రభుత్వం చేతల్లో నిరూపించిందని అన్నారు. సమగ్రాభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, ఉపాధి సృష్టి పట్ల మా ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి ఆయన పునరుద్ఘాటించారు. నేడు ప్రపంచమంతా పునరుత్పాదక ఇంధనరంగంపై దృష్టి సారిస్తోందన్నారు. అందులో భాగంగా ప్రజాప్రభుత్వం కూడా సౌరశక్తి విభాగంలోస్థిరమైన ప్రగతిని సాధిస్తోందన్నారు. సౌరశక్తి ప్రాజెక్టులు, రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు మరియు ఇతర పర్యావరణ అనుకూల కార్యక్రమాలకు బ్యాంకులు చురుగ్గా రుణ సహాయం అందించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. సామాజిక భద్రత, బీమా పథకాల పరిధిలోకి రాష్ట్ర ప్రజలను తీసుకురావాలన్నారు. బ్యాంకులు కేవలం డబ్బు డిపాజిట్ చేసే, రుణాలు ఇచ్చే ఆర్థిక సంస్థలుగానే కాకుండా, రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధి భాగస్వాములుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రజల డబ్బు అంతా బ్యాంకులకే చేరుతుంది, కాబట్టి ఆ నిధులను ఏ రంగాల అభివృద్ధికి రుణాలుగా ఇస్తున్నామనేది చాలా ముఖ్యం. రాష్ట్ర ఆర్థిక వృద్ధికి, ఉపాధికి ఏ రంగం ఎక్కువ దోహదపడుతుందో ఆలోచించి బ్యాంకులు వ్యూహాత్మకంగా రుణాలు అందించాలన్నారు.
ప్రజాప్రభుత్వం 2047 ఆర్థిక సంవత్సరం నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది పెద్ద కల. తెలంగాణ ప్రస్తుత వృద్ధి రేటు చూస్తుంటే ఇది ఖచ్చితంగా సాధ్యమేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశ సగటు వృద్ధి రేటు 8.2? గా ఉంటే, తెలంగాణ వృద్ధి రేటు 10.7 శాతంతో దూసుకుపోతోందని చెప్పారు. దేశ సగటు తలసరి ఆదాయం ?2.1 లక్షలుగా ఉంటే, తెలంగాణ తలసరి ఆదాయం ?4.18 లక్షలతో దేశంలోనే అగ్రగామిగా ఉందని ఉప ముఖ్యమంత్రి గర్వంగా ప్రకటించారు. తెలంగాణ ప్రజాప్రభుత్వం మూసీ నది పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం అత్యంత వేగంగా పూర్తి చేయడంకూడా ప్,ధాన లక్ష్యాలుగా నిర్దేశిరచుకుని ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణలో వేగంగా పట్టణీకరణ జరుగుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో సేవల రంగాని అధిక అవకాశాలు ఉంటాయని ఆయన చెప్పారు. హిళా ఆర్థిక సాధికారత కోసం రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల వడ్డీ లేని రుణాలు రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచుతున్నట్లు ఈ సందర్భంగా చెప్పారు. ఈ సంవత్సరం హైదరాబాద్ నగరంలో మహిళా సంఘాలకు రుణ పంపిణీ యుద్ధప్రాతిపదికన దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. హైదరాబాద్ నగరం మహిళలకు వ్యాపార రంగంలో, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల్లో ఎదగడానికి ఎన్నో అవకాశాలను ఇస్తోందని చెప్పారు. నగరంలోని మురికివాడల్లోని యువ మహిళా పారిశ్రామికవేత్తలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలో త్వరలోనే అనేక ఇండస్ట్రియల్ హబ్‌లు, క్లస్టర్లను తీసుకువస్తున్నట్లు ఏ
ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇందులో భాగంగా ఫార్మా, ఫ్యాబ్ సిటీ, స్టీల్, లెదర్, టెక్స్‌టైల్ వంటి వివిధ రంగాలను డిజైన్ చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో రోల్ మోడల్ గా తెలంగాణ...

హైదరాబాద్:డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇందులో భాగంగా... ప్రభుత్వ పౌర సేవల్ని మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా ప్రజల ముంగిటకే చేర్చేలా ఒక ప్రత్యేక కాంప్రహెన్సివ్ రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నామన్నారు. దిఇన్స్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) ఆధ్వర్యంలో శుక్రవారం నోవాటెల్ హెచ్ఐసీసీలో నిర్వహించిన 'డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ ÷నాన్స్ సమ్మిట్ 2026'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ప్రస్తుతం గ్లోబల్ ఎకానమీ ఊహించని వేగంతో డిజిటల్ వైపు దూసుకుపోతోందని, సంప్రదాయ పద్ధతుల స్థానంలో వ్యవస్థను రీ–డ్జి÷న్ చేసే సరికొత్త డిజిటల్ ఈక్వేషన్స్ తెరపైకి వచ్చాయన్నారు. ఈ గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ కు అనుగుణంగా మార్పుల్ని అందిపుచ్చుకునే దేశాలకే భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రపంచం లోనే అతిపెద్ద డిజిటల్ ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందన్నారు. డిజిటల్ పేమెంట్స్ నుంచి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వరకు... మనం సాధిస్తున్న పరివర్తనను ప్రపంచం ఆసక్తిగా గమనిస్తోందన్నారు. ఈ గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో భారత్ సాధిస్తున్న ప్రగతికి తెలంగాణ ఒక గ్రోత్ ఇంజన్ లా మారిందన్నారు. భావితరాల అవసరాలకు అనుగుణంగా నెక్స్ట్ జనరేషన్ ఇన్నోవేషన్స్, టాలెంట్, ఎకనామిక్ గ్రోత్.. ఈ మూడింటినీ నడిపించే ఒక బలమైన ఎకోసిస్టంను ఇప్పటి నుంచే అభివృద్ధి చేస్తున్నామన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో మన వాటాను10 శాతానికి చేర్చాలనే సంకల్పంతో ముందుకెళు తున్నామన్నారు. ఒకప్పుడు కేవలం సంప్రదాయ బుక్ కీపింగ్, అకౌంట్స్ ఆడిటింగ్‌కే పరిమితమైన సీఏలు.. నేడు కార్పొరేట్ సంస్థలకు 'స్ట్రాటజిక్ బిజినెస్ అడ్వైజర్స్'గా రూపాంతరం చెందారన్నారు. ఏఐ, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ తదితర ఎమర్జింగ్ టెక్నాలజీస్ వల్ల ÷నాన్స్ రంగంలో సరికొత్త అవకాశాలు... అదే స్థాయిలో సైబర్ మోసాలు, డీప్‌ఫేక్స్, సైబర్ అరెస్ట్, క్రిప్టో÷-టో ఫ్రాడ్స్ తదితర సవాళ్లు కూడా తెరపైకి వచ్చాయన్నారు. ఇలాంటి తరుణంలో సీఏలు కేవలం ÷నాన్షియల్ ఆడిటింగ్‌కే పరిమితం కాకుండా... 'సైబర్ అష్యూరెన్స్'కూ ప్రాధాన్యమివ్వాల్సిన అవసరముందన్నారు. మారుతున్న ట్రెండ్స్ కు స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్ పై దృష్టి సారించాలని సూచించారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఅండ్ఏజీ ఆనంద్
మోహన్ బజాజ్, సెర్ట్ ? ఇన్ జాయింట్ డైరెక్టర్ అభిషేక్ సోలంకి, ప్రిన్సిపల్ డైరెక్టర్ ఆఫ్ ఇన్ కం ట్యాక్స్ ఇన్వెస్టిగేషన్ రాజగోపాల్ శర్మ, సెబీ సీజీఎం సాహిల్ మాలిక్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీ హర్షవర్ధన్, ఆర్బీఐ సీజీఎం శైలజా రాణి జంపాల, ఎన్ ఎస్ ఈ సీఐఎస్వో రాజేష్ థాపర్, డేటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సీఈవో వినాయక్ గాడ్సే తదితరులు పాల్గొన్నారు.

24 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల

జూన్, జులైలో 24 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో పది రాష్ట్రాల్లోని 24 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. జూన్ 18న రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఈసీ తెలిపింది. జూన్ 1న నోటిఫికేషన్, నామినేషన్ల దాఖలుకు జూన్ 8 చివరి తేదీ. 9న నామినేషన్ల పరిశీలన. నామినేషన్ల ఉపసంహరణకు జూన్ 11 వరకు గడువు తేదీగా ఈసీ ప్రకటించింది. ఎన్నికలు ముగిసిన రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరగనుంది. జూన్ 20 కల్లా ఎన్నికల ప్రక్రియ ముగియనుంది.
ఏపీలో నాలుగు స్థానాలకు..
ఏపీ నుంచి ప్రస్తుతం రాజ్యసభలో ప్రాతినిధ్యం వహిస్తున్న పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, పరిమళ్ నత్వానీ, సానా సతీష్‌ల పదవీ కాలం జూన్ 26న ముగియనుంది. దీంతో ఏపీలోని నాలుగు స్థానాలకు జూన్ 18న ఎన్నికలు జరగనున్నాయి.

తిరుమలలో భక్తుల రద్దీ

అభిషేకసేవలో సామాన్యులకు దర్శనం

తిరుమల: తిరుమలలో రద్దీ కారణంగా సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇచ్చేందుకు టైం మేనేజ్‌మెంట్‌పై దృష్టి సారించినట్లు అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు. గురువారం రికార్డు స్థాయిలో 79 వేల మంది భక్తులకు దర్శన భాగ్యం కల్పించినట్లు ఆయన చెప్పారు. శుక్రవారం అభిషేక సేవ సమయంలో సామాన్య భక్తులను దర్శనానికి అనుమతించామన్నారు. అభిషేక సేవ సమయంలో 5850 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా తితిదే కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీవారి అభిషేక సేవ సమయంలో సామాన్య భక్తులను శ్రీవారి దర్శనానికి అనుమతించింది. గతేడాది వేసవిలోనూ అభిషేక సమయంలో భక్తులకు స్వామివారి దర్శనభాగ్యం కల్పించింది.

జూలై నుంచే అందుబాటులోకి భోగాపురం

అక్కడి నుంచే విమాన సర్వీసుల రాకపోకలు

అమరావతి: జులై 8వ తేదీ నుంచి భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు విమానాశ్రయం అందుబాటులోకి రానుంది. జులై 5వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభించే అవకాశం ఉంది. జులై 8వ తేదీ నుంచి తమ విమానాలన్నీ భోగాపురం నుంచే నడుస్తాయని పలు విమానయాన సంస్థలు ఇప్పటికే ప్రకటించాయి. జులై 8వ తేదీ నుంచి అల్లూరి సీతారామరాజు విమానాశ్రయానికి రావాలని ఇప్పటికే తమ ప్రయాణికులకు సర్క్యులర్లు జారీ చేశాయి. 2026 జూలై 8వ తేదీ నుంచి స్కూట్ ఎయిర్‌లైన్స్‌కు సంబంధించిన అన్ని విమానాలు విశాఖపట్నం విమానాశ్రయం నుంచి కాకుండా.. కొత్తగా నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి నడుస్తాయని స్కూట్ ఎయిర్‌లైన్స్ సర్క్యులర్ జారీ చేసింది. విమానాశ్రయం మారినప్పటికీ, ఎయిర్‌పోర్ట్ కోడ్ '÷జి' గానే కొనసాగుతుందని తెలిపింది. చెక్–ఇన్ కౌంటర్లు, స్కూట్ ఎయిర్‌లైన్స్ కౌంటర్లు కొత్త విమానాశ్రయంలోని టెర్మినల్ 1 లోపల ఉంటాయని విమానయాన సంస్థ వెల్లడించింది. విమానం బయలుదేరే సమయానికి 2.5 గంటల (150 నిమిషాలు) ముందే చెక్–ఇన్ కౌంటర్లు తెరవబడతాయని తెలిపింది. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం (భోగాపురం) విశాఖపట్నం సిటీ సెంటర్ నుంచి సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉంది. ప్రయాణికులు ఎలాంటి ఆలస్యం లేకుండా చెక్–ఇన్ ప్రక్రియలను పూర్తి చేసుకోవడానికి.. విమానం టైం కంటే కనీసం 120 నిమిషాల ముందే ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోవాలని స్కూట్ ఎయిర్ లైన్స్ సంస్థ సూచించింది.

పంట అమ్ముకోలేక గోస పడుతున్న రైతు

సర్కార్ తీరుపై మాజీ ఎమ్మెల్యే రసమయి ఆగ్రహం

కరీంగనర్:పంట పండితే సంతోషించాల్సిన రైతన్న నేడు అమ్ముకోవడానికి దుఃఖిస్తున్నాడని.. ధాన్యం కొనుగోళ్లలో తీవ్రంగా జాప్యం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ధ్వజమెత్తారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. రెండు నెలలుగా రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ఉంటూ, ధాన్యం కొనకపోవడంతో అష్టకష్టాలు పడుతున్నారన్నారు. సకాలంలో ధాన్యం కొనకపోవడంతో అప్పులు తీర్చలేక, ఎండవేడిమి తట్టుకోలేక రైతులు చనిపోతున్నారు. చీలాపూర్ గ్రామానికి చెందిన బాలయ్య అనే రైతు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలో ఇప్పటికే 8మందికి పైగా చనిపోయారనీ, ఇవన్నీ ప్రభుత్వ హత్యలే అన్నారు. ఫొటోలకు పోజులు కొట్టి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి, వాటిని పర్యవేక్షించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తీవ్ర దోపిడీ జరుగుతున్నదనీ, స్వయంగా రైతులే తనకు చెప్పుకుని బాధపడుతున్నారనీ, ఏనాడు రాని నాణ్యమైన వడ్లు ఈ ఏడు వచ్చాయనీ, అలాంటి వడ్లను బీ గ్రేడ్ కు తీసుకొచ్చి రైతును ఆర్థికంగా దోచుకు తింటున్నా ఎవరు పట్టించుకోవడం లేదు ఆగ్రహం వ్యక్తం చేశారు. ÷ునకొండూర్ నియోజకవర్గంలో ఎక్కడా కూడా ఏ గ్రేడ్ ధాన్యం రావడం లేదా..? అని ప్రశ్నించారు. బీ గ్రేడ్ ధాన్యం పేరు చెప్తూ బస్తా వడ్లపై రూ.20 దోచుకు తింటున్నది ఇక్కడున్న ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రభుత్వమని ఆరోపించారు. యూరియా ఇచ్చేందుకు యాప్ లు పెట్టి రైతుల బతుకులను ఆగం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా..? అని అడిగారు.

నీచ రాజకీయాలు జగన్‌కు అలవాటే

అమరావతి:వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజకీయ లబ్ది కోసం ఎంతటి నీచానికైనా దిగుతారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సొంత తండ్రి మరణాన్ని సైతం రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం జగన్‌కే చెల్లిందని, ఆయన వైఖరి అత్యంత బాధాకరమని విమర్శించారు. అమరావతిలో మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. జగన్ గత ఐదేళ్ల పాలనపై, ఆయన రాజకీయ శైలిపై నిప్పులు చెరిగారు.
తండ్రి చావును కూడా రాజకీయ ప్రయోజనాలకు జగన్ వాడుకోవటం బాధాకరం. 5ఏళ్లు సీఎంగా ఉండి తండ్రి, బాబాయ్ హత్యపై అనుమానాలు ఎందుకు నివృత్తి చేయలేదు. అధికాకంలో ఉన్నప్పుడు అహంకారంతో వ్యవహరించి, ఇప్పుడు అధికారం పోయేసరికి ప్రజల్లో సానుభూతి కోసం 'బీద ఏడుపులు' ఏడవడం జగన్‌కే చెల్లిందన్నారు. ప్రజల్లో సానుభూతి పొందే ఆలోచనలు విరమించుకుని, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యమైతే జగన్ కే మంచిది. జగన్ పరిపాలన, అరాచకాలను అసహ్యించుకునే.. 2024 ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పారు. చంద్రబాబు నిర్ణయాలు నేటి తరంతో పాటు భవిష్యత్తు తరాలకూ ఉపయోగపడేలా ఉంటాయి. మూడు రాజధానులంటూ ప్రజల్లో తిరస్కరణకు గురయ్యారు.. ఇప్పుడు అమరావతి అభివృద్ధి చూసి ఓర్వలేక మావిగన్ అంటూ వితండవాదం చేస్తున్నారు. రాష్ట్రానికి, రాష్ట్రప్రజలకూ నష్టం చేసే నిలకడలేని జగన్ మాటలను ఎవరూ విశ్వసించరని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అమరావతి నిర్మాణంతో జగన్ తట్టుకోలేక పోతున్నారని మండిపడ్డారు.

2.5 కోట్ల విత్తన బంతుల పంపిణీ

అమరావతి:అటవీ శాఖ ఆధ్వర్యంలో 2.5 కోట్ల విత్తన బంతులను పంపిణీ చేయాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. వీటి తయారీ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలని అన్నారు. అందుకు అన్ని వర్గాల ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖపై పవన్ కళ్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జూన్ నెలలో నిర్వహించనున్న విత్తన బంతుల (సీడ్ బాల్స్) తయారీ కార్యక్రమంపై అధికారులకు ఆయన దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాకాల సీజన్‌ను పూర్తిగా వినియోగించుకోవాలని అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. జులై, ఆగస్టు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా విత్తన బంతులను విస్తారంగా చల్లడానికి అటవీ శాఖ ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు.

గుండెపోటుతో తాసిల్దార్ లక్ష్మీనారాయణ మృతి

బద్వేలు ఉదయం ప్రతినిధి



మండల తాసిల్దార్ లక్ష్మీనారాయణ 62 గురువారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారు ఈయన బద్వేలు పట్టణానికి చెందినవారు వారం పది రోజుల క్రితం కాశి నాయన మండల తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు గతంలో బద్వేలు డిప్యూటీ తాసిల్దారుగా పనిచేశారు ఆ తర్వాత ప్రమోషన్ పై తాసిల్దారుగా బ్రహ్మంగారిమఠం వల్లూరు మైలవరం ప్రాంతాల్లో తాసిల్దారుగా పనిచేశారు

అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి.

అరటి తోటలను పరిశీలించిన సిపిఎం రైతు సంఘం నాయకులు.

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి

కడప జిల్లాలో గత రాత్రి అకాల వర్షాలతో అరటి నిమ్మ మామిడి చీని బొప్పాయి ఇతర కాయగూరలు పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని తక్షణమే రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం పార్టీ కడప జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం సీకే దిన్నె మండలం కొలుములపల్లి పంచాయతీ పరిధిలో గాలివానకు నష్టపోయిన అరటి తోటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట చేతికి వచ్చి కోత దశలో పకృతి వైపరీత్యాలతో గాలి వాన రావడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోయారని ఆయన తెలిపారు. లింగాల పులివెందుల వేముల తదితర ప్రాంతాలలో నష్టపోయిన రైతాంగాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు గ్రామ రైతు అగ్రికల్చర్ అధికారులను క్షేత్రస్థాయిలో పంట నష్టం అంచనా వేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు. ఉద్యానవన పంటలకు ఎకరాకు 50 వేల రూపాయలు ఇచ్చి రైతాంగాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. లేనిపక్షంలో రైతాంగాన్ని కలుపుకొని ఆందోళన పోరాటాలకు శ్రీకారం చుడుతామని ఆయన హెచ్చరించారు ఈ పర్యటన కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ సోమన్న కుమారుడి వివాహానికి హాజరైన వైసిపి ఇన్చార్జి రాజీవ్ రెడ్డి

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్

ప్రతినిధి గోనెగండ్ల మండలం పెద్దనెలటూరు గ్రామ మాజీ సర్పంచ్ కీలా నడిపి సోమన్న కుమారుడి వివాహ వేడుకకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు ఫెడ్రక్వాల్ ఉ తేజ రాణి దంపతులకు వివాహ శు భాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం ఆనందంగా సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారుఅలాగే ఈ వివాహ వేడుక గ్రామ పెద్దలు, బంధుమిత్రులు, అభిమానుల సమక్షంలో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు మండలం ఎంపీపీ గొల్ల కేశన్న, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మన్సూర్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షుడు చాంద్ బాషా, నియోజకవర్గ వాలంటీర్స్ విభాగ అధ్యక్షుడు ఎస్.కె బాబూలాల్, వాలంటీర్స్ విభాగ జిల్లా కార్యదర్శి బాలకృష్ణ, పటేల్,వీరేష్ కృష్ణ, కిల ఎల్లప్ప, గుత్తి దానం, ప్రసాద్,కుమార్, దస్తగిరి మరియు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళ దారుణ హత్య.

హోళగుంద,ఉదయం న్యూస్

:మండల పరిధిలోని సులువాయి గ్రామంలో గురువారం అర్ధరాత్రి ఎల్లమ్మ (45) అనే మహిళ దారుణ హత్యకు గురైంది.వివరాలోకెళ్తే సులువాయి గ్రామానికి చెందిన హరిజన గాదిలింగప్పకు ఇద్దరు భార్యలు ఇందులో ఎల్లమ్మ రెండవ భార్య ఇమే పేరు మీద ఉన్న ఆస్తిని తనకు ఇవ్వకపోవడంతో మొదటి భార్య కుమారుడు శేఖన్న ఆస్తి కోసం అర్ధరాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఎరుకులి కొడవలితో నరికి దారుణంగా చంపాడు.విషయం తెలుసుకున్న ఆస్పరీ సీఐ శ్రీనివాస్ నాయక్ సంఘటన స్థలానికి చేరుకుని సంఘటనకు గల కారణాలు తేలుసుకున్నారు.అలాగే మృతురాలి కుమార్తె గుండమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు చెప్పారు.సీఐ వెంట హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీ నారాయణ నాయక్,కానిస్టేబుల్ షేక్ష వలి ఉన్నారు.అదేవిధంగా మృతురాలికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

గ్రామంలో త్రాగునీటి ఇబ్బంది లేకుండా చర్యలు.

హోళగుంద,ఉదయం న్యూస్:

గ్రామంలో త్రాగునీటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక ఫిల్టర్ బెడ్ వద్ద కాలనీలకు సరఫరా చేసే త్రాగునీటి బ్లీచింగ్ పిచికారి చేసి క్లోరినేషన్ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేజర్ గ్రామ పంచాయతీ ప్రజలకు త్రాగునీటి ఎద్దడి లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ప్రధానంగా గ్రామంలోని కాలనీలకు వంతుల వారిగా నీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు.ప్రజలు కూడా నీటిని పొదుపుగా వాడుకోవాలని చెప్పారు.ప్రతి నీటి చుక్క అమూల్యమైనదన్నారు.అంతేకాకుండా కాలనీలోని చివరి ఇంటి వరకు త్రాగునీరు అందిస్తామన్నారు.మరియు ఏవైనా త్రాగునీటి పరమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.

ఏపీ సహా 10 రాష్ట్రాల్లో రాజ్యసభ ఎన్నికలు.. ఎన్నికల సంఘం కీలక ప్రకటన

దేశ రాజకీయాల్లో కీలకమైన రాజ్యసభ ఎన్నికలకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. దేశంలోని 10 రాష్ట్రాలకు చెందిన 24 రాజ్యసభ స్థానాలకు జూన్ 18న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఈసీ ప్రకటించింది. అదే రోజు ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలను వెల్లడించనున్నారు. మొత్తం ఎన్నికల ప్రక్రియ జూన్ 20 నాటికి పూర్తికానుంది.

రాజ్యసభ సభ్యుల పదవీకాలం జూన్ 21 నుంచి జూలై 19 మధ్య ముగియనున్న నేపథ్యంలో ఈ ఎన్నికలు జరుగుతున్నాయని ఎన్నికల సంఘం తెలిపింది. జూన్ 18న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు.

ఎన్నికల షెడ్యూల్ ప్రకారం జూన్ 8 నామినేషన్ల దాఖలకు చివరి తేదీ. జూన్ 9న నామినేషన్ పత్రాల పరిశీలన జరగనుండగా, జూన్ 11 వరకు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చు.

ఈ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కర్ణాటక రాష్ట్రాల్లో చెరో నాలుగు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో చెరో మూడు స్థానాలు, జార్ఖండ్‌లో రెండు స్థానాలకు పోలింగ్ ఉంటుంది. ఇక మణిపూర్, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, మిజోరం రాష్ట్రాల్లో ఒక్కో స్థానానికి ఎన్నిక జరుగుతుంది.

రాజకీయ విశ్లేషకుల అంచనాల ప్రకారం ఈ ఎన్నికల్లో చీణూ కూటమి ఆధిపత్యం కొనసాగించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. మొత్తం 24 స్థానాల్లో చీణూ దాదాపు 16 స్థానాలు గెలుచుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇందులో దీష్ఘుతీఫ్ఆఖ జీఖఅ్ఖ ్ఞఖతీఎ 12 స్థానాలు గెలుచుకునే అవకాశం ఉండగా, మిత్రపక్షాలైన చీఫ్అశీఖ్ఖశ్రీ ్రావశీజూశ్రీవ'ం ్ఞఖతీఎ, జీఖఅ్ఖ ఋఖశ్రీ (రావఎఞబశ్రీఖతీ), వీఅఓశీ చీఫ్అశీఖ్ఖశ్రీ ఖీతీశీత్, ఎవశ్రీబస్త్రబ ఋవయిఖఎ ్ఞఖతీఎ కూటమి ఉన్న నాలుగు స్థానాలు గెలుచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.మరోవైపు ×చీణ×ూ కూటమి ఐదు స్థానాలు సాధించే అవకాశముందని అంచనా. ఇందులో కాంగ్రెస్ నాలుగు స్థానాలు, జీష్ఘుతీఎష్ఘుఅం వీబ్‌స్‌అ వీశీతీఎష్ఘు ఒక స్థానం గెలుచుకోవచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌లో ్యా= జశీఅస్త్రతీవం ్ఞఖతీఎ ఒక్కస్థానమూ గెలిచే అవకాశం లేదు. ఆ పార్టీ గత ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితమైంది.ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న ఎణూ నేతృత్వంలోని చీణూ కూటమికి అసెంబ్లీలో భారీ మెజారిటీ ఉండటంతో నాలుగు స్థానాలపై ఆధిపత్యం సాధించే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. గుజరాత్‌లో దీజీు అన్ని స్థానాలు గెలుచుకునే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. కర్ణాటకలో దీజీు-జీణూ కూటమి ఒక స్థానం గెలుచుకునే అవకాశం ఉండగా, రాజస్థాన్ మరియు మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభావం కనిపించే అవకాశం ఉంది.

ఇక తమిళనాడు రాజకీయాలపై కూడా ప్రత్యేక దృష్టి నెలకొంది. నటుడు ఎఅయిఖఎ స్థాపించిన ఖఎఅశ్రీఖష్ఘు ఎవ్‌తీఅ ఋఖఓష్ఘుష్ఘుఖఎ త్వరలోనే రాజ్యసభలో ఖాతా తెరవొచ్చన్న చర్చ రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది.

రాజ్యసభ ఎన్నికలతో పాటు మహారాష్ట్ర, తమిళనాడులో ఖాళీ అయిన రెండు రాజ్యసభ స్థానాలకు ఉపఎన్నికలు కూడా జూన్ 18నే నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది.

ఈ ఎన్నికలు రాజ్యసభలో రాజకీయ పార్టీల బలం, భవిష్యత్ కూటముల సమీకరణాలను ప్రభావితం చేసే అవకాశముండటంతో దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

బస్టాండ్ లో ఎన్టీ రామారావు విగ్రహ ప్రతిష్ట చేయాలి

హోళగుంద ఉదయంన్యూస్

మండల కేంద్రంలో శుక్రవారం ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి నివాసంలో కలిసిన హోళ గుంద మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు. ఎర్రి స్వామి ఆంజనేయులు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కోరిక మేరకు హోళ గుంద గ్రామం బస్టాండ్ సర్కిల్ నందు కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు .. కాస్య విగ్రహం ఏర్పాటు గురించి పార్టీ కార్యకర్తల తరఫున వినతి పత్రం ఇవ్వడం జరిగింది.. ఎన్టీఆర్ పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో గొప్ప పథకాలు అమలు చేశారు.. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి తెలియజేసిన మహానేత.. ప్రజలే దేవుళ్ళు సిద్ధాంతంతో సేవ చేసిన గొప్ప నాయకుడు ప్రజల హృదయాల్లో.. చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు లాంటి మహానుభావుని విగ్రహం మన గ్రామంలో ఏర్పాటు చేయడానికి కార్యకర్తలు నిర్ణయించుకున్నారని ఇన్చార్జి తెలియజేయడం జరిగింది.. ఈ విషయంపై ఆలూరు నియోజకవర్గం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ .. తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి గారు కార్యకర్తల అభిప్రాయం మేరకు.. హోళగుంద సర్కిల్ బస్టాండ్ నందు ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు మేము ముందు ఉండి నడిపిస్తామని కార్యకర్తలకు.. మా తరఫున అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎర్రి స్వామి ఆంజనేయులు పాల్గొనడం జరిగింది

కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ తో ఎంపీ మద్దిల గురుమూర్తి భేటీ...

రేణిగుంట టేషన్ ను ప్రధాన టెర్మినల్ గా అభివృద్ధి చేయాలి...

నైలేట్ శాశ్వత క్యాంపస్ కోసం రూ.300 కోట్లు కేటాయించండి...

న్యూఢిల్లీ: మే 22,(ఉదయం ప్రతినిధి)

తిరుపతి పార్లమెంట్ పరిధిలోని రైల్వే ప్రయాణికుల సమస్యల పరిష్కారం, డిజిటల్ విద్యారంగ అభివృద్ధి పై ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రత్యేక దృష్టి పెట్టారు. శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి నియోజకవర్గ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా రేణిగుంట రైల్వే స్టేషన్లో మెరుగైన వసతులు పార్కింగ్ కార్గో సదుపాయాలు కల్పించాలని కోరారు. గూడూరు నుంచి సింహపురి ఎక్స్ ప్రెస్ ను తిరుపతి వరకు పొడిగించాలని వెందొడులో కృష్ణ పూరి తిరుమల ఎక్స్ప్రెస్ లకు స్టాపేజీలు ఇవ్వాలన్నారు. తిరుపతిలో నైలెట్ శాశ్వత క్యాంపస్ ఏర్పార్టును వేగవంతం చేస్తూ రూ.300 కోట్లు మంజూరు చేయాలని ఎస్వీయూ సైబర్ పరిశోధనల కేంద్రానికి కేంద్ర ప్రభుత్వం పూర్తి మద్దతు ప్రకటించాలని ఎంపీ గురుమూర్తి కోరారు.

సైబర్ నేరగాళ్ల వలలో శిరివెళ్ల

అప్రమత్తం చేస్తున్న పోలీసులు

ఉదయం న్యూస్ శిరివెళ్ల

నిర్లక్ష్యం వహిస్తున్న బ్యాంకు మేనేజర్లు.శిరివెళ్ల మే 22 : సైబర్ నేరగాళ్లు రకరకాల కుయుక్తులతో కుట్రలతో టెక్నాలజీని అడ్డుపెట్టుకొని ఇతరుల బ్యాంకు ఖాతాల నుండి నగదును సులువుగా ఈజీగా తమ ఖాతాలకు జమ చేసుకుంటున్న సంఘటనలు ఆయా బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ల నిర్లక్ష్యాన్ని అలసత్వాన్ని వేలెత్తి చూపుతున్నాయి. బ్యాంకుల్లో నగదు దాచుకున్న లావాదేవీలు జరుపుకున్న సేఫ్టీ ఉన్నట్లా లేనట్లా అని పలువురు అయోమయం వ్యక్తం చేస్తున్నారు. ఖాతాదారులు బ్యాంకు కి వెళితే సవాలక్ష డాక్యుమెంట్లు కావాలంటూ పాన్ కార్డు ఆధార్ కార్డు పాస్ బుక్ తంబు ఐరిస్ వంటి ఆధారాలు కావాలని బ్యాంకు ఖాతాదారునికి చెబుతూ లావాదేవీలలో ముప్పు తిప్పలు పెడుతున్న బ్యాంక్ మేనేజర్లు ఈ సైబర్ నేరగాళ్లకు సులువుగా ఎలా నగదు దారా దత్తం చేస్తున్నారని పలువురు ఘాటుగా విమర్శిస్తున్నారు. సిరివెళ్ల మండల కేంద్రంలోని బీజాబీర్ అను యువకుడు తను ఫోన్ పే నుండి ఇతరులకు పంపకుండానే నేరుగా తన ఖాతా నుండి నగదు డెబిట్ అయినట్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.హ సిరివెళ్ల యూనియన్ బ్యాంక్ నుండి తమ నగదు సుమారు 1 లక్ష 5 వేలు పైగా సైబర్ నేరగాళ్లు దోచేశారని ఆవేదన వ్యక్తం చేశారు సదరు విషయమై యూనియన్ బ్యాంక్ వద్దకు మేనేజర్ వద్దకు వెళ్లగా మేనేజర్ దురుసుగా అలసత్వంగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని వెళ్లి కంప్లైంట్ ఇచ్చుకపో ఇక్కడ నీకు సంబంధం లేదు. ఫోన్ పే వాడవద్దు అంటూ సమాధానం చెప్పినట్లు వాపోయాడు ఫోన్ పే వాడుతున్నప్పటికీ బ్యాంకు నుండి నగదు ఎలా జమ అయ్యింది ఎక్కడికి వెళ్ళింది ఏ ఖాతాలో ఉన్నది అని అడిగితే సదరు బ్రాంచ్ మేనేజర్ నిర్లక్ష్యపు సమాధానం చెప్పారని అన్నారు తమ ఖాతా నుండి నగదు డెబిట్ క్రెడిట్ కాకుండా హోల్డ్ లో పెట్టాల్సిన బ్యాంకు మేనేజర్ అలసత్వపు సమాధానంతో నష్టపోయిన ఖాతాదారునికి మరింత నష్టపోయే విధంగా సమాధానం చెబుతున్నారని అన్నారు సదరు సైబర్ క్రైమ్ నేరగాళ్లకు చిక్కినటువంటి జాబి సిరివెళ్ల పోలీస్ స్టేషన్లో సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు ఈ సందర్భంగా జావిద్ మాట్లాడుతూ తాను ట్రాక్టర్ ద్వారా వ్యవసాయం చేస్తున్నానని ఒక రైతు కష్టార్జితాన్ని ఒక బ్రాంచ్ నుండి మరొక ఖాతాకు బదిలీ అవుతుంటే బ్రాంచి మేనేజర్ ఏం చేస్తున్నారని బ్రాంచ్లో సెక్యూరిటీ లేదా అని ప్రశ్నించారు ప్రస్తుతం సిరివెళ్ల మండల వ్యాప్తంగా ఏపీకే ఆప్ లో సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయని వాటిపై క్లిక్ చేసి ఆర్థిక నష్టాలు చెవి చూడరాదని జావిద్ మండల ప్రజలకు తెలియజేశారు సైబర్ నేరగాళ్లు దోచేసిన సొమ్మును రికవరీ చేసి న్యాయం చేయాలని అధికారులను జావిద్ కోరారు.

దార్శనికత, నమ్మకం, వేగానికి ప్రతిరూపం " సేల్ " సోలార్ ప్రాజెక్టు

కడప బ్యూరో (జమ్మలమడుగు) ఉదయం ప్రతినిధి

జమ్మలమడుగు: ఈరోజు కేవలం ఒక సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం మాత్రమే కాదు, దార్శనికత, నమ్మకం, వేగం, కార్యనిర్వహణ కలగలిసిన వేడుక అని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గం కొండాపురం మండలం టి.కొండూరు గ్రామంలో రూ.3వేలకోట్లతో నిర్మించిన సుఖ్ బీర్ ఆగ్రో ఎనర్జీ లిమిటెడ్ (సేల్) వారి 600 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులను మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... "మా నాన్న ఉత్తరం రాశారు.. మా తాత కల కన్నారు.. నేను ఆత్మలతో మాట్లాడాను అంటే నమ్మే వాళ్ళు ఎవరు లేరు బ్రదర్. మా బ్రాండ్ జాబ్ క్రియేషన్... మీ బ్రాండ్ గొడ్డలి." రెండింటికీ ఎంతో తేడా ఉందని అన్నారు.

రాష్ట్రం చూపు.. జమ్మలమడుగు వైపు

మంత్రి లోకేష్ మాట్లాడుతూ...రికార్డ్ టైమ్ లో సేల్ ప్రాజెక్ట్ పూర్తి అయింది. ఇది స్థానిక రైతుల విజయం, జమ్మలమడుగు యువత విజయం. మీ సహకారం వల్లనే ఈ ప్రాజెక్ట్ 11 నెలల్లో పూర్తి అయింది. రాష్ట్రం మొతం జమ్మలమడుగు వైపు చూస్తోంది. ఈరోజు ఇతర నియోజకవర్గాల వాళ్ళు మాకు కూడా ఇటువంటి కంపెనీలు వస్తే బాగుంటుంది అనుకుంటున్నారు. ఇక్కడ మెగా సోలార్ పార్క్ ఏర్పాటు చేసింది మనమే. ఇప్పుడు సేల్ తీసుకువచ్చింది మనమే. అదానీ, చింతా గ్రీన్, జెన్‌కో -- ఎన్టిపిసి పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్‌లు తీసుకొచ్చింది మనమే. సేల్ కంపెనీ రావడం వల్ల రైతులకు లబ్ధి జరిగింది, యువతకు ఉద్యోగాలు వచ్చాయి. కంపెనీలు తీసుకురావాలన్నా, ఉద్యోగాలు కల్పించాలన్నా అది ఒక్క మన బ్రాండ్ సీబీఎన్ గారికి మాత్రమే సాధ్యమని అన్నారు.

విజయానికి మూడు మెట్లు

పెట్టుబడుల సాధన, పరిశ్రమల స్థాపన, ఉద్యోగాల కల్పనలో ఏపీ విజయానికి ముఖ్యమైన మూడు కారణాలున్నాయి. అవి ఏంటంటే.. మొదటిది --- బ్రాండ్ సీబీఎన్. "పెట్టుబడిదారులు ఇప్పుడు మేము ఎంత త్వరగా ఆంధ్రప్రదేశ్‌కు రాగలం?" అని అడుగుతున్నారు. ఎందుకంటే, ఇచ్చిన మాటను చేతల్లో చూపే నాయకత్వంతో నిర్మితమైన ఆంధ్రప్రదేశ్ నేడు ఒక గ్లోబల్ బ్రాండ్‌గా ఎదిగింది. రెండవది --- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. మేము స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను నమ్ముతాం. నిర్ణయాలు వేగంగా తీసుకుని, ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేసినప్పుడే విధానాలకు విలువ ఉంటుంది. ఈ ప్రాజెక్టే అందుకు నిదర్శనం. ప్రాజెక్ట్ భూమిపూజ నుండి ప్రారంభోత్సవం వరకు రికార్డు స్థాయిలో 11 నెలల్లో పూర్తయింది. మూడవది --- డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ మద్దతుతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానం మరింత వేగవంతమైంది. మాది డబుల్-ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్. రాష్ట్రప్రభుత్వ దార్శనికతకు కేంద్ర ప్రభుత్వ మద్దతు తోడైనప్పుడు అభివృద్ధి పరుగులు పెడుతుంది.

ప్రపంచంతో పోటీపడే ఎకోసిస్టమ్ నిర్మాణం

ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, సాఫ్ట్‌వేర్, డ్రోన్‌లు, ఫుడ్ ప్రాసెసింగ్, ఫార్మా, అధునాతన తయారీ వంటి రంగాల్లో 22 ప్రత్యేక గ్రోత్ క్లస్టర్లను నిర్మిస్తోంది. ఆధునిక ఆర్థిక వృద్ధి ఎకోసిస్టమ్స్, స్పెషలైజేషన్, ఆవిష్కరణల ద్వారానే సాధ్యమవుతుంది. ఆంధ్రప్రదేశ్, భారత ప్రభుత్వం కలిసి భవిష్యత్తు కోసం ప్రపంచవ్యాప్తంగా పోటీపడగల ఎకో సిస్టమ్స్ ను నిర్మిస్తున్నాయి. సేల్ నాయకత్వంతో మొట్టమొదటి సంభాషణ నాకు ఇప్పటికీ గుర్తుంది. ఢిల్లీలో ఒక టెలికాం ఆపరేటర్ల సంఘం సమావేశం సందర్భంగా జరిగింది. అది పునరుత్పాదక ఇంధనానికి సంబంధించిన సమావేశం కూడా కాదు. కానీ ఆరోజు ఆంధ్రప్రదేశ్‌లో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను నిర్మించాలనే తమ ప్రణాళికల గురించి సేల్ నాయకత్వం ఎంతో ఉద్వేగంగా మాట్లాడింది. వారి ఉద్దేశాన్ని నేను వెంటనే గ్రహించాను. రెన్యువబుల్ ఎనర్జీలో ఫలితాలను సాధించాలన్న సేల్ సంస్థ దీర్ఘకాలిక ఆలోచన, వారి తపనను నేను పసిగట్టగలిగాను.

జగన్ కు ఛీటింగ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ఇవ్వొచ్చు

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి

ఈరోజు జగన్ ప్రెస్ మీట్ చూశాక ఆయనకు ఛీటింగ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ఇవ్వొచ్చని అన్పించింది. తల్లి, చెల్లిని తరిమేశారు, బాబాయిని లేపేసి మరో చెల్లి కుటుంబానికి అన్యాయం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కడప అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ... సొంత జిల్లాను, సొంత నియోజకవర్గాన్ని కూడా ఆయన మోసం చేశారు. 2019లో సొంత బాబాయిని లేపేసింది జగన్మోహన్ రెడ్డి. తొలుత గుండెపోటు అన్నారు, తర్వాత గొడ్డలివేటు బయటకు వచ్చింది. తర్వాత దొంగపేపర్ లో నారాసుర రక్తచరిత్ర అని రాసి చంద్రబాబు చేతిలో కత్తి పెట్టి ఫోటో వేశారు. తర్వాత జగన్ ఎంత మోసగాడో ప్రజలకు అర్థమైంది. అందుకే వైకాపాకు ముద్దుగా గొడ్డలిపార్టీ అని పేరుపెట్టాం. రపరపా అన్నది వారే కదా. జగన్ సినిమా చూపిస్తే ఎండ్ కార్డు వేసే బాధ్యత మా కేడర్ ది. జగన్ నటనకు ఖచ్చితంగా భాస్కర్ అవార్డు గ్యారంటీగా వస్తుంది. ఆ నటన చూస్తే నాకే ఆశ్చర్యం వేస్తుంది. బయట ముద్దులు పెట్టి, లోపల గొడ్డలి పోటువేస్తారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి పెద్ద దస్తగిరిని జగన్ మేనమామ చంపేసి, మాపై కేసు పెడతామని బెదిరిస్తారా, ప్రతిపక్షంలోనే మేం భయపడలేదు, ఇప్పుడు కేసులకు భయపడతామా? రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్మోహన్ రెడ్డి. కడపలో ఒక పెద్దాయన ఎగిరెగిరి పడుతున్నారు. త్వరలో ఆయన టైమ్ కూడా వస్తుంది, చట్టాలు ఉల్లంఘించిన వారిని వదిలేది లేదు. ఎవరూ ఆయనను కాపాడలేరు.

2029 లోగా కడప స్టీల్ ప్లాంటులో ఉత్పత్తి ప్రారంభం

ప్రజలంతా గుండెపై చేయివేసుకొని ఆలోచించండి. జగన్ సిఎంగా ఉండగా కడపకు ఒక్క పరిశ్రమ తెచ్చారా, ఒక్క సాగునీటి ప్రాజెక్టు తెచ్చారా, అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోతే బాధితులను పట్టించుకున్నారా? యువగళం పాదయాత్ర సమయంలో ఇదే కడప గడ్డపై నేను మిషన్ రాయలసీమను ప్రకటించాను. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మారుస్తానని మాట ఇచ్చి, ఇప్పుడు ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నాం. గత రెండేళ్లలో రూ. లక్షకోట్ల పరిశ్రమలు రాయలసీమకు తెచ్చాం. 2029 ఎన్నికల్లోపు కడప స్టీల్ ప్లాంట్ కమర్షియల్ ప్రొడక్షన్ ప్రారంభించేలా నేను బాధ్యత తీసుకుంటా. గొడ్డలి పార్టీకి ఫ్యాక్షనిస్టులుంటే మనవద్ద ఫైటర్లు ఉన్నారు. పసుపుసైన్యం గుండె ధైర్యం చాలాగొప్పది, అవతల ఎవరు ఉన్నా మనం తగ్గేదే లేదు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలంతా ఒక కుటుంబంలా పార్టీ బలోపేతానికి కలసికట్టుగా పనిచేయాలి.

మైనింగ్‌తో రాష్ట్రానికి ఆదాయం, యువతకు ఉద్యోగాలు... మంత్రి కొల్లు రవీంద్ర

తుగ్గలి:ఉదయం న్యూస్:

మైనింగ్ ప్రక్రియ ద్వారా రాష్ట్రానికి ఆదాయంతో పాటుగా యువతకు ఉద్యోగాలు లభిస్తాయని ఘనవి శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలియజేశారు.శుక్రవారం రోజున తుగ్గలి మండలం జొన్నగిరి -- పగిడిరాయి గ్రామాల సమీపంలో ఉన్న జియో మైసూర్ సర్వీసెస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్వహిస్తున్న గోల్డ్ మైన్స్‌ను రాష్ట్ర మైన్స్ అండ్ జియాలజీ,ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర,పత్తికొండ ఎమ్మెల్యే శ్యామ్ బాబు కలిసి సందర్శించారు.గోల్డ్ మైనింగ్ కార్యకలాపాలు,ఆధునిక సాంకేతిక పద్ధతులు,ఖనిజ శుద్ధి ప్రక్రియలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ జొన్నగిరి గోల్డ్ మైన్స్‌లో అత్యాధునిక యంత్రాంగం,నూతన సాంకేతిక పద్ధతులు ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం గనుల్లో సుమారు 300 మీటర్ల లోతు వరకు తవ్వకాలు జరుగుతున్నాయని,భవిష్యత్తులో రెండు కిలోమీటర్ల లోతు వరకు వెళ్లే అవకాశముందని తెలిపారు.లోతుకు వెళ్లే కొద్దీ బంగారం నిల్వలు మరింత పెరిగే అవకాశముందని పేర్కొన్నారు. ప్రస్తుతం రోజుకు సగటున ఒక కిలో బంగారం ఉత్పత్తి అవుతుండగా, నెలకు సుమారు 30 కిలోల వరకు ఉత్పత్తి చేస్తున్నారని వెల్లడించారు. జొన్నగిరి పరిసర ప్రాంతాల్లో సుమారు 13 వేల టన్నుల వరకు ఖనిజ నిల్వలు ఉన్నాయని అంచనా వేస్తున్నట్లు మంత్రి తెలిపారు.ఇప్పటివరకు రెండు లక్షల టన్నుల ఖనిజాన్ని ప్రాసెసింగ్ చేసినట్లు వివరించారు.ఈ గోల్డ్ మైన్ దేశంలోనే తొలి ప్రైవేట్ గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టులలో ఒకటిగా నిలుస్తోందన్నారు.రాష్ట్రంలో మైనింగ్ రంగంలో ఇంకా విస్తృత అవకాశాలు ఉన్నాయని,అనంతపురం జిల్లా రామగిరి ప్రాంతంలో కూడా గోల్డ్ మైనింగ్‌కు అనుకూల ప్రాంతాలను గుర్తించామని చెప్పారు.త్వరలోనే అక్కడి ప్రక్రియలను పూర్తి చేసి అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.గత ప్రభుత్వ కాలంలో మైనింగ్ రంగం నిర్లక్ష్యానికి గురైందని, ప్రస్తుత ప్రభుత్వం మాత్రం ఖనిజ సంపదను రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడే విధంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు.రాష్ట్ర తీరప్రాంతాల్లో లభించే రేర్ ఎర్త్ మినరల్స్‌కు ప్రపంచవ్యాప్తంగా భారీ డిమాండ్ ఉందని,చైనాకు పోటీగా నిలిచే స్థాయిలో మన దేశంలో ఖనిజ వనరులు ఉన్నాయని పేర్కొన్నారు. విశాఖపట్నం పరిసర ప్రాంతాల్లో రేర్ ఎర్త్ మినరల్స్ అభివృద్ధికి అవసరమైన బ్లాకులను గుర్తించి టెండర్ ప్రక్రియలు పూర్తి చేస్తున్నామని తెలిపారు.అదే విధంగా క్వార్జ్ ఖనిజానికి విలువ ఆధారిత పరిశ్రమలు తీసుకువచ్చి, సోలార్ ప్యానెల్స్ వంటి ఉత్పత్తులను రాష్ట్రంలోనే తయారు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.దీని ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని చెప్పారు.అలాగే రాష్ట్రంలో లభించే గ్రానైట్‌కు అంతర్జాతీయ మార్కెట్లో భారీ డిమాండ్ ఉందని,వాటిని విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చి అలంకార వస్తువుల తయారీకి ప్రోత్సాహం అందించనున్నట్లు వెల్లడించారు. జొన్నగిరి గోల్డ్ మైన్స్‌ను ముఖ్యమంత్రి త్వరలో సందర్శించే అవకాశముందని మంత్రి తెలిపారు

జొన్నగిరి గోల్డ్ మైన్‌తో ప్రాంతీయాభివృద్ధికి కొత్త దిశ

పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబు.

తుగ్గలి:ఉదయం న్యూస్:

జొన్నగిరి గోల్డ్ మైన్ ప్రారంభం కావడంతో ప్రాంతీయాభివృద్ధికి కొత్త దిశ మొదలవుతుందని పత్తికొండ శాసనసభ్యులు కేఈ శాంబాబు తెలియజేశారు.గోల్డ్ మైనింగ్ పనులు ప్రారంభం కావడం ద్వారా ప్రాంతాలే కాకుండా మండలం,జిల్లా,రాష్ట్రం కూడా అభివృద్ధి వైపు ముందుకు సాగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సరైన ప్రోత్సాహం, పారదర్శకత లేకపోవడం వల్ల ఈ ప్రాజెక్ట్ ముందుకు సాగలేదన్నారు. అప్పటి పాలకుల వైఖరి కారణంగా సంస్థ అనేక ఇబ్బందులు ఎదుర్కొని,తటస్థ ధోరణిలో కొనసాగాల్సి వచ్చిందని పేర్కొన్నారు.అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గోల్డ్ మైన్ కార్యకలాపాలు వేగవంతమయ్యాయని చెప్పారు.జొన్నగిరి గోల్డ్ మైన్ ద్వారా రాష్ట్రానికి గణనీయమైన ఆదాయం సమకూరుతుండటంతో పాటు స్థానిక యువతకు ఉపాధి లభిస్తోందన్నారు. ఇప్పటికే 300 నుండి 400 మందికిపైగా స్థానిక యువతకు,విద్యావంతులకు, కార్మికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు.ముఖ్యంగా ప్రతి సంవత్సరం ఎండాకాలంలో వలసలకు వెళ్లే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు గోల్డ్ మైన్ కారణంగా స్థానికంగా ఉపాధి లభిస్తూ వలసలను తగ్గించే పరిస్థితి ఏర్పడిందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే పర్యావరణ అనుమతులు,నీటి కేటాయింపులు వంటి కీలక అంశాలు అప్పటి ఉప ముఖ్యమంత్రి కే.ఈ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పూర్తి అయ్యాయన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అనుకూల వాతావరణాన్ని కల్పించడంతో గోల్డ్ ప్రొడక్షన్ విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు.రాబోయే రోజుల్లో ఓపెన్ మైనింగ్ కార్యకలాపాలు కూడా ప్రారంభం కానున్నాయని,దాంతో మరింత పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని చెప్పారు. స్థానిక యువతకు ఉద్యోగాలు,ప్రాంతానికి ఆర్థికాభివృద్ధి,రాష్ట్రానికి ఆదాయం తీసుకొచ్చే ఈ ప్రాజెక్ట్ ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు .ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఓబులేసు,టిడిపి జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ,బోయ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ,గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ (ఇంచార్జ్) నాగిని,డి.ఎస్.పి వెంకట రామయ్య,తహసిల్దార్ రవి,రెవిన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరాముడు,మండల సర్వేయర్ సుధాకర్,వీఆర్వో రంగన్న, పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్లు నారాయణస్వామి,రాజు నాయక్,పారా చిట్టెన్న,ఉప్పర్లపల్లె సొసైటీ చైర్మన్ అప్పా వేణు,మాజీ జెడ్పిటిసి పురుషోత్తం చౌదరి,మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షుడు వెంకట్రాముడు చౌదరి, సంఘాల బాలన్న,మిద్దె వెంకటేశ్వర్లు, మిద్దె రవి,పగిడిరాయి ఈశ్వర్ రెడ్డి, సంఘాల కృష్ణ,మనోహర్ చౌదరి,గిరిగేట్ల తిమ్మయ్య చౌదరి,ఎర్రగుడి వెంకటస్వామి,చంద్రశేఖర్ యాదవ్, మధుబాబు,మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేష్,టిడిపి తెలుగు మహిళా మండలి అధ్యక్షురాలు రాతన ఈరమ్మ,బిజెపి మండల అధ్యక్షుడు చక్రాల లక్ష్మన్న,పత్తికొండ నియోజకవర్గం జనసేన సమన్వయకర్త రాజశేఖర్,జియో మైసూర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గణేషన్,జిఎం బాలాజీ,పిఆర్ఓ రాజేష్ తదితర నియోజకవర్గం కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం

ఉదయం ప్రతినిధి.

లోకకల్యాణం కోసం షష్ఠిని పురస్కరించుకుని దేవస్థానం ఈ రోజు (22.05.2026) ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది.

ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి.

కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది.

ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.

తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి.

సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు,పెరుగు,తేనె,నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

జియో మైసూర్ గోల్డ్ మైన్స్ బాధిత రైతులకు అండగా బిజెపి

మంత్రి కొల్లు రవీంద్ర కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు.

తుగ్గలి:ఉదయం న్యూస్:

తుగ్గలి మండల పరిధిలోని గల జొన్నగిరి-- పగిడిరాయి మధ్యలో ఉన్న జియో మైసూర్ గోల్డ్ మైన్స్‌ను శుక్రవారం రోజున గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పరిశీలించారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు మంత్రిను కలిసి రైతుల సమస్యను విన్నవించారు.మైన్స్ యాజమాన్యం రైతుల పొలాల్లో కరెంటు స్తంభాలు నాటి,ప్రతి పోల్‌కు రూ 6000 నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు చెల్లించలేదని వినతి పత్రం ద్వారా తెలిపారు.దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి కొల్లు రవీంద్ర,రైతుల సమస్యను యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తుగ్గలి మండల అధ్యక్షులు లక్ష్మన్న,కర్నూలు జిల్లా బిజెపి అధికార ప్రతినిధి హోసూర్ బ్రహ్మయ్య,పత్తికొండ మండల అధ్యక్షులు కరణం నరేష్,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోవర్ధన్,రాంపల్లి రంగయ్య,పత్తికొండ ప్రధాన కార్యదర్శి వీరేష్,ఎద్దులదొడ్డి లక్ష్మణస్వామి, శ్రీనివాస్ ఆచారి,ఆదోని మార్కెట్ యార్డ్ వైస్ ప్రెసిడెంట్ విజయ్ కృష్ణ,రైతులు తదితర బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్

కడప బ్యూరో మైదుకూరు ఉదయం ప్రతినిధి

మైదుకూరు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మైదుకూరు ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారు ప్రొద్దుటూరు క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ గ్రామ సమస్యలు, వ్యక్తిగత వినతిపత్రాలు (అర్జీలు) ఎమ్మెల్యే గారికి సమర్పించారు.ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారు వెంటనే స్పందించి, సంబంధిత శాఖ అధికారులకు ఆ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే గారిని ప్రజలు అభినందించారు.

జొన్నగిరి గోల్డ్ మైన్స్‌లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలి... సి.పి.ఐ

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మంత్రి కు వినతిపత్రం అందజేసిన సిపిఐ నాయకులు.

తుగ్గలి: ఉదయం న్యూస్:

తుగ్గలి మండలం జొన్నగిరి-పగిడిరాయి మధ్య ఏర్పాటు చేస్తున్న గోల్డ్ మైన్స్‌లో స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ) తుగ్గలి మండల సమితి తెలియజేసింది.ఈ మేరకు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కు పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు ఆధ్వర్యంలో మండల సిపిఐ నాయకులు మంత్రి కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సి.పి.ఐ నాయకులు మాట్లాడుతూ తుగ్గలి మండలం జిల్లాలోనే అత్యంత వెనుకబడిన కరువు ప్రాంతమని,ఇక్కడ ఐదేళ్లకు ఒకసారి కూడా సరిగా పంటలు పండవని,ఇక్కడ ఉపాధి లేక యువత హైదరాబాద్,బెంగళూరు వంటి నగరాలకువలస వెళుతున్నారన్నారు. గోల్డ్ మైన్స్ వస్తే ఉద్యోగాలు వస్తాయని, స్థానికులకు ప్రాధాన్యత ఇస్తామని కంపెనీ వారు భూసేకరణ సమయంలో హామీ ఇచ్చారు.కానీ ఇప్పుడు ఆ హామీని తుంగలో తొక్కి బీహార్, రాజస్థాన్,యూపీ నుండి కార్మికులను తెచ్చుకుంటున్నారని వారు మంత్రికి వివరించారు.మా మండలంలో ఐటీఐ, డిప్లొమా చేసిన నైపుణ్యం గల యువకులు వందల సంఖ్యలో ఉన్నారని,వారిని కాదని బయటి రాష్ట్రాల వారికి ఉద్యోగాలు ఇవ్వడం అన్యాయని వారు మంత్రికి తెలియజేశారు.టెక్నికల్ కోర్సులు చేసిన స్థానికులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాల్లోకి తీసుకోని,భూములు కోల్పోయిన ప్రతి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని సిపిఐ నాయకులు మంత్రి కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్,సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్,సిపిఐ నాయకులు ఎర్రగుడి భాస్కర్ రెడ్డి,కొండారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో తహసిల్దార్ మృతి

బ్రహ్మం గారి మఠం ఉదయం ప్రతినిధి

బ్రహ్మంగారిమఠం లో తహసీల్దారుగా పనిచేసి ప్రస్తుతం ఎస్.ఏ.కాసినాయన మండలంలో తహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న మునగాల లక్ష్మీనారాయణ గారు ఈరోజు సాయంత్రం అనారోగ్య కారణాలతో తిరుపతి రష్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శివైక్యం పొందినట్లు సమాచారం.ఆయన ఆత్మ కు శాంతి చేకూర్చాలని హలో గురు నాయకులు అధికారులు సంతాపం వ్యక్తం చేశారు. బ్రహ్మంగారిమఠంలోని తన నివాసం వద్దకు గురువారం రాత్రి ఆయన మృతదేహాన్ని తిరుపతి నుండి తీసుకొచ్చి శుక్రవారం సాయంత్రం దహన కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయన భార్య కుమారుడు కుమార్తెతో పాటు పలువురు బంధువులు ఉద్యోగులు పదవీ విరమణ పొందిన ఉద్యోగులు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ

పదవ తరగతి 2026 ఫలితాల్లో ఆళ్లగడ్డ టౌన్ లోని ప్రజ్ఞ హై స్కూల్ విద్యార్థి ఎస్ డి ఎం ఫయాజ్ 594 మార్కులతో ఆళ్లగడ్డ నియోజవర్గ స్థాయిలో టాపర్ గా రాణించిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆళ్లగడ్డ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేడు ఆళ్లగడ్డ టౌన్ లోని పాత మసీదు అనగా జామియా మర్కజ్ మసీదు నందు శుక్రవారం నమాజ్ తర్వాత ఆళ్లగడ్డ మండలం ప్రభుత్వ ఖాజీ, మతపెద్ద, పాత మసీదు ఇమామ్ మహమ్మద్ జాఫర్ సాదిక్ గారు విద్యార్థి ఫయాజ్ ను శాలువాతో జ్ఞాపికతో సత్కరించారు విద్యార్థి తండ్రి మహబూబ్ బాషను శాలువతో సత్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ షేక్ హుస్సేన్ భాష, ఆళ్లగడ్డ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి అమీర్ బాషా, కోశాధికారి ఫ్రూట్స్ మండి ఎం షర్ఫుద్దీన్ జమాల్ వలి పాల్గొన్నారు ఈ సందర్భంగా మత పెద్ద మసీదు మామ్ మహమ్మద్ జాఫర్ సాదిక్ గారు మాట్లాడుతూ ఆళ్లగడ్డ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముస్లిం విద్యార్థి ఫయాజ్ సన్మానించడం అభినందించడం జ్ఞాపిక ఇవ్వడం ముస్లిం విద్యార్థులు శ్రద్ధగా చదవాలని కోరుకుంటూ సమాజంలో ముస్లిమ్స్ చదువులో వెనకబడి ఉండడాన్ని గమనించి ముస్లిం కుటుంబాల విద్యార్థులు బాలురు బాలికలు శ్రద్ధగా చదివి ఉన్నత శ్రేణిలో రాణించి గొప్ప గొప్ప ఉద్యోగాలలో రాణించి నిజాయితీగా దేశభక్తితో విలువలతో సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు చదువు శక్తివంతమైన ఆయుధమని సంస్కారవంతునిగా తీర్చిదిద్దుతుందని తెలిపారు ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ హుస్సేన్ భాష మాట్లాడుతూ ఆళ్లగడ్డలో ముస్లిం విద్యార్థులు డిగ్రీలోనూ ఇంటర్లోనూ 10వ తరగతి లోను అసాధారణ ఫలితాలతో రాణించడం అభినందనీయం శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆళ్లగడ్డ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి అమీర్ భాష మాట్లాడుతూ ప్రజ్ఞ హైస్కూల్ విద్యార్థి ఫయాజ్ ఆళ్లగడ్డ నియోజకవర్గం ఎస్ఎస్సి ఫలితాల్లో టెన్త్ టాపర్గా రాణించడం చదువులో శ్రద్ధ, దీక్ష, సంకల్పబల, పట్టుదల నిబద్ధత స్ఫూర్తిగా నిలవడం జరిగింది తల్లిదండ్రుల సహకారం ఉపాధ్యాయుల బోధన యాజమాన్యం కృషి విజేతగా నిలవడం సందర్భంగా వారికి అభినందనలు తెలపడం జరిగింది ఈ సందర్భంగా ఆళ్లగడ్డ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ట్రెజరర్ మాట్లాడుతూ ముస్లిం విద్యార్థులు టెన్త్ క్లాస్ రిజల్ట్ లో టాపర్స్ గా రావడం అభినందిస్తూ భవిష్యత్తులో ఆళ్లగడ్డకు మంచి పేరు తీసుకురావాలని కోరారు

లబ్ధిదారులకు 72. 20 లక్షల చెక్కులు పంపిణీ

కడప బ్యూరో మైదుకూరు ఉదయం ప్రతినిధి

మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారు ప్రొద్దుటూరు క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 84 మంది లబ్ధిదారులకు రూ.71,20,390/- విలువైన చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వం ప్రజల పట్ల ఉన్న కట్టుబాటుకు నిదర్శనమని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

రికార్డు స్థాయిలో 79 వేల మందికి శ్రీవారి దర్శనం

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి

వేసవి సెలవుల నేపథ్యంలో తిరుమలలో భక్తుల రద్దీ గణనీయంగా పెరిగినప్పటికీ సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా టీటీడీ అత్యంత సమర్థవంతంగా దర్శన ఏర్పాట్లు చేస్తోందని టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు.శుక్రవారం ఉదయం ఆయన శ్రీవారి ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా భక్తుల రద్దీని ముందుగానే అంచనా వేసి టైమ్ మేనేజ్మెంట్, క్యూలైన్ల నిర్వహణ, నిరంతర పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి సారించడంతో దర్శనాల సంఖ్యలో గణనీయమైన వృద్ధి సాధ్యమైందన్నారు.ప్రతిరోజూ సాధారణ దర్శనాలతో పాటు అదనంగా 15 వేల మందికి పైగా భక్తులకు శ్రీవారి దర్శనం కల్పిస్తున్నామని వెల్లడించారు. ముఖ్యంగా శ్రీవారి అభిషేక సేవ సమయంలోనూ ఐదు వేల మంది సర్వదర్శన భక్తులకు దర్శనం కల్పించడం ద్వారా సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు.సాధారణంగా గురువారం నాడు శ్రీవారికి నిర్వహించే వారపు కైంకర్యాల కారణంగా దర్శన సమయం తక్కువగా ఉన్నా కూడా తొలిసారి రికార్డు స్థాయిలో 79 వేల మందికి శ్రీవారి దర్శనం కల్పించడం టీటీడీ సామర్థ్యానికి నిదర్శనమన్నారు. ప్రతి గంటకు క్యూలైన్ల పరిస్థితిని ఉన్నతాధికారులు సమీక్షిస్తూ, అవసరమైన నిర్ణయాలను తక్షణమే అమలు చేయడం వల్ల దర్శన ప్రక్రియ మరింత వేగవంతమైందన్నారు.

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన వైసిపి నాయకులు

తుగ్గలి:ఉదయం న్యూస్:

వైసీపీ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని పత్తికొండ నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి, ఎర్రగుడి రామచంద్రారెడ్డి,రాతన మోహన్ రెడ్డి,తుగ్గలి మోహన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,రెవెన్యూ ఉద్యోగుల సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు టిఎండి హుస్సేన్‌లు విజయవాడలో గురువారం రోజున రాత్రి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు,పార్టీ బలోపేతం, గ్రామస్థాయి కార్యకర్తలపై నాయకులతో ఆయన విస్తృతంగా చర్చించారు.పార్టీ శ్రేణులు ప్రజలతో మమేకమై ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, వైఎస్సార్సీపీ సిద్ధాంతాలను బలోపేతం చేయాలని జగన్మోహన్ రెడ్డి నాయకులకు సూచించినట్లు నాయకులు తెలియజేశారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు, కార్యకర్తల అభిప్రాయాలు,భవిష్యత్ కార్యాచరణపై నాయకుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. స్థానిక ఎన్నికలలో వైసీపీ పార్టీ సత్తా చాటేలా కృషి చేయాలని ఆయన తెలియజేశారన్నారు.ఈ సమావేశంలో జగన్‌ను కలిసిన అనంతరం నాయకులు మాట్లాడుతూ పార్టీ మరింత బలోపేతం దిశగా పనిచేస్తామని అన్నారు.

జనాభా గణనను వేగవంతంగా పూర్తి చేయాలి : సెన్సెస్ డైరెక్టర్ నివాస్

నంద్యాల జిల్లాలో 83.26 శాతం జనాభా గణన పూర్తి : కలెక్టర్ రాజకుమారివలస కార్మికులు, హాస్టల్ విద్యార్థుల వివరాల నమోదుపై ప్రత్యేక దృష్టి

నంద్యాల, మే 22:- ఉదయం న్యూస్ ప్రతినిధి

జిల్లాలో జనాభా గణన ప్రక్రియను వేగవంతంగా, ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని సెన్సెస్ డైరెక్టర్ నివాస్ అన్ని జిల్లాల కలెక్టర్లకు సూచించారు. శుక్రవారం అమరావతి సచివాలయం నుండి జనాభా గణన పురోగతిపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, డీఆర్ఓ రామునాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం జనాభా సుమారు 21.36 లక్షలుగా నమోదవుతుండగా, ఇప్పటివరకు 83.26 శాతం గణన ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. ఎన్నికల అంచనాల ప్రకారం జిల్లా జనాభా సుమారు 19.13 లక్షలుగా ఉండగా, గ్రామ/వార్డు సచివాలయాల సి ఎస్ డబ్ల్యూ ఎస్ డేటా ప్రకారం అది 20 లక్షల వరకు ఉండే అవకాశముందని వివరించారు.పాణ్యం మండలంలో జనాభా గణనలో వ్యత్యాసాలు అధికంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. మండల పరిధిలో రెండు ఇంజనీరింగ్ కళాశాలలు, ఒక మెడికల్ కళాశాలతో పాటు పలు ప్రైవేట్ విద్యాసంస్థలు ఉండటంతో ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు అక్కడ నివసిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో విద్యాసంస్థలు, హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులు మరియు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారి వివరాలను సమగ్రంగా నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు.అదేవిధంగా, నంద్యాల పట్టణం బ్యాంకింగ్ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్లకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందడంతో ఇతర రాష్ట్రాల నుంచి కూడా అనేక మంది విద్యార్థులు, అభ్యర్థులు ఇక్కడికి వస్తున్నారని తెలిపారు. దీంతో కొంత సమాచారం ఇంకా నమోదు దశలో ఉన్నట్లు వెల్లడించారు.వలస కార్మికులు, చిన్నారులు, లేబర్ కాలనీలు, నిర్మాణ ప్రాంగణాల్లో నివసిస్తున్న కుటుంబాలు సి ఎస్ డబ్ల్యూ ఎస్ పరిధిలోకి రాకపోయే అవకాశమున్నందున, అటువంటి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సెన్సెస్ డైరెక్టర్ సూచించారు. గుంటూరు--అమరావతి ప్రాంతాల్లో అమలు చేసిన విధానాలను ఆదర్శంగా తీసుకొని ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. అలాగే, లాక్ చేసి ఉన్న ఇళ్లను తిరిగి సందర్శించి వివరాలను సేకరించడంతో పాటు, ఎవరూ మిగిలిపోకుండా జనాభా గణన ప్రక్రియను పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

సుప్రీంకోర్టు తీర్పుతోనైనా కేంద్రం ఒబిసి కుటుంబాలను లెక్కించాలి....

ఉదయం న్యూస్ వనపర్తి

దేశవ్యాప్తంగా చేపట్టిన జన గణనలో బీసీ కులాల లెక్కలను సేకరించడాన్ని సుప్రీంకోర్టు సమర్థించడం అభినందనీయమని, సుప్రీంకోర్టు తీర్పుతోనైనా కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి బీసీ కులగనన ప్రక్రియను ప్రారంభించారని బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బీసీ పొలిటికల్ జేఏసీ కార్యాలయంలో శుక్రవారం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ కురుమ అధ్యక్షతన జరిగిన బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో దన్నోజు అరవింద్ చారి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గల్లి నుండి ఢిల్లీ వరకు దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగణనలో బీసీ కులగణన చేపట్టాలని దశాబ్దాలుగా తాము చేస్తున్న పోరాటం సుప్రీంకోర్టు తీర్పుతో తుది దశకు చేరిందని, కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పుతోనైనా కళ్ళు తెరిచి ఇప్పటికైనా బీసీ కుటుంబాలను ప్రత్యేకంగా లెక్కించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీల పక్షాన నిలబడినందుకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ త్రిసభ్య ధర్మాసనానికి బీసీల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మహిళ అధ్యక్షురాలు శ్రీవిద్య గౌడ్ సితారాల మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇటీవల కులగనన అంశంపై చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా బీసీ బహుజన వర్గాల్లో కొత్త చర్చకు దారి తీశాయని పేర్కొన్నారు. కుల గణన అనేది కేవలం సంఖ్యల ప్రక్రియ మాత్రమే కాకుండా సామాజిక న్యాయం సాధనకు అవసరమైన రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని తెలిపారు. ముఖ్యంగా బీసీ మహిళల అసలు సామాజిక, ఆర్థిక పరిస్థితులు ప్రభుత్వానికి తెలియాలంటే అధికారిక కుల గణన చాలా అవసరం అని అన్నారు. రాజేష్ యాదవ్, నరేష్ యాదవ్, నాగ శేషు, శ్రీధర్, సంధ్య, గాయత్రి, అనూష తదితరులు పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతాయుతంగా ప్రజల అర్జీలని సత్వరం పరిష్కరించి న్యాయం చేయాలి, అదే ప్రజాపాలనకు నిజమైన అర్థం :

ఉదయం న్యూస్ వనపర్తి

వనపర్తి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం :వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డివనపర్తి కలెక్టరేట్లో ఘనంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లాస్థాయి కార్యక్రమందళారీ వ్యవస్థ అనేది సమూలంగా లేకుండా చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యమని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజల అర్జీలపై నిర్లక్ష్యం వద్దని, వేగంగా పరిష్కరించాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరం నందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితోపాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు భీమ్య నాయక్, అదనపు ఎస్పీ రాజేష్ మీనా ఉన్నారు. కార్యక్రమానికి ముందుగా తెలంగాణ గీతాన్ని ఆలపించి, సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని చదివి వినిపించారు. అనంతరం వనపర్తి నియోజకవర్గం లో ప్రజా ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను లబ్ధి పొందుతున్న వారి వివరాలను తెలియజేసారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలకు తోడుగా అదనంగా మరిన్ని పథకాలను ప్రజలకు అందిస్తుందని తెలిపారు. విద్యా వైద్యంపై ప్రధాన దృష్టి సారించి, వీటికి ప్రధానంగా నిధులు కేటాయించే విధంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు. ప్రజల అర్జీలను, దరఖాస్తులను వేగంగా పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలని సూచించారు. దళారీ వ్యవస్థ అనేది సమూలంగా లేకుండా చేయాలనేదే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజల అర్జీలపై నిర్లక్ష్యం వద్దని, వాటిని వేగంగా పరిష్కరించాలని తెలిపారుఎటువంటి సమస్య లేకుండా భూభారతి కి సంబంధించి రైతుల నుంచి వచ్చే అర్జీలను శరవేగంగా పరిష్కరించాలని సూచించారు. ఇక ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులు పరిమితులకు లోబడి ఇండ్లను నిర్మించుకోవాలని, పరిమితికి మించి ఇండ్ల నిర్మాణం చేసుకోవడం ద్వారా తిరిగి అప్పులపాలయ్యే అవకాశం ఉంటుందని ఆ దిశగా అధికారులు పర్యవేక్షణ సాగించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలపై ప్రతి వ్యక్తికి సరైన సమాచారం అందాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. సమైక్య రాష్ట్రంలో 65 ఏళ్లలో కేవలం రాష్ట్ర అప్పు రూ. 65 వేల కోట్లు ఉంటే, గత ప్రభుత్వం పది ఏళ్లలో 8 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వాటిని నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. యువత పక్కదారి పట్టకుండా, డ్రగ్స్ వైపు మల్లకుండా క్రీడల వైపు ప్రోత్సహించాలని సూచించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర ఏళ్లలో ప్రజలకు ఎన్నో మంచి కార్యక్రమాలు చేసిందని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను చేరువ చేయడంలో బాగా పనిచేస్తున్న అధికారులకు ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు.

సోలార్ పవర్ ప్రాజెక్టును ప్రారంభించిన మంత్రులు

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి

కడప జిల్లా కొండాపురం మండలంలో బి కోడూరు గ్రామం వద్ద శుక్రవారం సోలార్ పవర్ ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఐటి,విద్యాశాఖ మంత్రి మంత్రి శ్రీ నారా లోకేష్ బాబు గారు, విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు మరియు జమ్మలమడుగు శాసనసభ్యులు శ్రీ ఆదినారాయణ రెడ్డి గారు టిడిపి జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి కమలాపురం శాసనసభ్యులు కృష్ణ చైతన్య రెడ్డి పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ శ్రీ.యం.రవీంద్ర నాథ్ రెడ్డి గారితో పాటు టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీ పి మునిశేఖర్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శివప్రసాద్ రెడ్డి

నంద్యాల మే 22 :- ఉదయం న్యూస్ ప్రతినిధి

నంద్యాలలోని మంత్రి గారి క్యాంప్ కార్యాలయం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారిని కర్నూలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (పిఏ టూ స్పెషల్ కలెక్టర్) శివప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి గారికి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శివప్రసాద్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లాకు సంబంధించిన పలు పరిపాలనా పరమైన అంశాలపై మంత్రి ఫరూక్ గారితో చర్చించారు.ఈ మర్యాదపూర్వక సమావేశంలో నంద్యాల ఎమ్మార్వోలు శ్రీనివాసులు, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు

మంత్రి కొల్లు రవీంద్ర ను కలిసిన మహిళా మండలి అధ్యక్షురాలు రాతన ఈరమ్మ

తుగ్గలి:ఉదయం న్యూస్:

తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి -- పగిడిరాయి గ్రామాల సమీపంలో గల జియో మైసూర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గోల్డ్ మైనింగ్ కార్యకలాపాలను పరిశీలించడానికి వచ్చిన గనుల,ఎక్సైజ్ శాఖామంత్రి కొల్లు రవీంద్రను పత్తికొండ శాసనసభ్యులు కేఈ శాంబాబు ఆధ్వర్యంలో తుగ్గలి మండల టిడిపి తెలుగు మహిళా మండలి అధ్యక్షురాలు రాతన ఈరమ్మ శుక్రవారం రోజున జొన్నగిరి గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధి కొరకు కృషి చేయాలని ఆమె మంత్రికి తెలియజేశానన్నారు.ఈ కార్యక్రమంలో రాతన మైరాముడు తదితరులు పాల్గొన్నారు.

కేసుల నిరూపణతోనే బాధితులకు నిజమైన న్యాయం...

నంద్యాల . మే22 :-ఉదయం న్యూస్ ప్రతినిధి

నంద్యాల జిల్లాఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు నేడు నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో కోర్టు మానిటరింగ్ సెల్ అధికారులు మరియు నంద్యాల సబ్ డివిజన్ పోలీసు అధికారులతో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు గారి ఆధ్వర్యంలో ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. నంద్యాల సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసులు, సాక్ష్యాధారాల ప్రవేశం, మరియు నిందితులకు శిక్షలు పడేలా చేయడంలో కోర్టు కానిస్టేబుళ్ల పాత్రపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ, బాధితులకు న్యాయం జరగాలన్నా, సమాజంలో నేరాల శాతం తగ్గాలన్నా కోర్టులలో కేసుల నిరూపణ అత్యంత కీలకమని స్పష్టం చేశారు.“పోలీస్ శాఖ ఎంత కష్టపడి దర్యాప్తు చేసినప్పటికీ... కోర్టులో సరైన సాక్ష్యాధారాలను ప్రవేశపెట్టి, కేసును నిరూపించి, నిందితులకు శిక్ష పడినప్పుడే బాధితులకు నిజమైన న్యాయం జరుగుతుంది. ఆ మహత్తర బాధ్యత కోర్టు కానిస్టేబుళ్లపైనే ఉంది.”అన్నారు.

దళితుల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ

ఉదయం న్యూస్ వనపర్తి

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో భాగ్యరెడ్డి వర్మ జయంతిని పురస్కరించుకొని సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి అనగారిన వర్గాల శ్రేయస్సుకోసం భాగ్య రెడ్డి వర్మ కృషి చేశారన్నారు. బాల్య వివాహాలు, అంటరానితనం, దేవదాసి, జోగిని వ్యవస్థలను రూపు మాపేందుకు పోరాటం చేశారని కొనియాడారు. దళిత ఉద్యమ పితా మహుడిగా, సంఘ సంస్కర్తగా భాగ్యరెడ్డి ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచారని, సమాజంలో దళితుల చైతన్యం కోసం అహర్నిశలు శ్రమించారన్నారు. మహానుభావుల జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని, మహనీయుల చరిత్ర, త్యాగాలను బావి తరాలకు అందించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని, దేశ భవిష్యత్తు, ప్రజల సంక్షేమం కోసం మహనీయులు ఆచరించిన మార్గాలను బావితరాలకు అందిస్తూ ముందుకు తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు భీమ్య నాయక్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రాంజీ రావు, మహనీయుల ఉత్సవ కమిటీ ఛైర్మెన్ గంధం నాగరాజు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు..

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి

దేశంలో రిజర్వేషన్ల ఫలాలు అందుకొని సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరిన కుటుంబాలు.. తరతరాలుగా అదే కోటాను కోరుకోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'తల్లిదండ్రులు ఇద్దరూ ఐఏఎస్ అధికారులై, ప్రభుత్వ సర్వీసుల్లో ఉంటూ పూర్తి స్థాయిలో స్థిరపడినప్పుడు, ఇక వారి పిల్లలకు రిజర్వేషన్ల కోటా ఎందుకు?' అని అత్యున్నత న్యాయస్థానం సంచలన ప్రశ్నలు సంధించింది. వెనుకబడిన వర్గాల్లోని 'క్రీమీలేయర్' (ధనిక, ఉన్నత శ్రేణి) పరిమితులు, రిజర్వేషన్ల మినహాయింపులపై దాఖలైన పిటిషన్లను విచారించిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈరోజు ఈ కీలక వ్యాఖ్యలు చేసింది.

తరతరాల కోటాతో వ్యవస్థ నుంచి బయటపడలేం!

విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న మాట్లాడుతూ.. విద్య, ఆర్థిక సాధికారత ద్వారా సమాజంలో ఒక స్థాయి లభిస్తుందని పేర్కొన్నారు. 'రిజర్వేషన్ల ద్వారా ఒకసారి ఉన్నత స్థాయికి చేరుకున్నాక కూడా, మళ్లీ వారి పిల్లల కోసం కోటాను ఆశించడం సరికాదు. ఇలాగైతే మనం రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి ఎప్పటికీ బయటపడలేం. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాల్సి ఉంది' అని వ్యాఖ్యానించారు. ఒక వ్యక్తి సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉండవచ్చని.. కానీ, రిజర్వేషన్ల ప్రయోజనం పొంది తల్లిదండ్రులు ఉన్నత స్థానాలకు వెళ్లినప్పుడు వారి పిల్లల పరిస్థితి మారుతుందని, ఇక్కడ ఒక సమతుల్యత అవసరమని కోర్టు స్పష్టం చేసింది.

చివరి వ్యక్తికి అందని ఫలాలు

ఒకే కుటుంబంలో ఉన్నత వర్గాలే అన్ని అవకాశాలను చేజిక్కించుకుంటే, అదే వర్గంలోని అత్యంత వెనుకబడిన పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. రిజర్వేషన్ల ఫలాలు కేవలం కొందరికే పరిమితం కాకుండా, సమాజంలో కిందిస్థాయిలో ఉన్న చివరి వ్యక్తికి కూడా అందాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుతం ఓబీసీలకే పరిమితమైన 'క్రీమీ లేయర్' నిబంధనలను, మరింత శాస్త్రీయంగా అమలు చేయడంపై న్యాయస్థానం దృష్టి సారించింది.

ఇంద్రా సాహ్ని కేసు తీర్పు.. ప్రస్తుత నిబంధనలు

1992 నాటి చారిత్రాత్మక 'ఇంద్ర సాహ్ని' (మండల్ కమిషన్) కేసులో సుప్రీంకోర్టు ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లను సమర్థిస్తూనే, వారిలో 'క్రీమీలేయర్' వర్గాలను మినహాయించాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం వార్షిక ఆదాయం రూ. 8 లక్షలు దాటిన వారితో పాటు.. ఉన్నత రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు, ఐఏఎస్, ఐపీఎస్ వంటి సీనియర్ బ్యూరోక్రాట్లు, మిలిటరీలో టాప్ ఆఫీసర్ల పిల్లలను ఆదాయంతో సంబంధం లేకుండా క్రీమీలేయర్ కింద పరిగణించి కోటా నుంచి మినహాయిస్తున్నారు. అయితే, ఈ మినహాయింపులను సవాల్ చేస్తూ కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి.

ఇక, ఈ కేసులో సుప్రీంకోర్టు.. కేంద్ర ప్రభుత్వానికి, ఇతర సంబంధిత వర్గాలకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు..ఏవో సురేష్ బాబు

పెండేకల్ ఆర్ఎస్ నందు ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేసిన ఏవో.

తుగ్గలి:ఉదయం న్యూస్:

డిఏపి యూరియా వంటి వాటిని అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు హెచ్చరించారు. మండల పరిధిలోని ఫర్టిలైజర్ షాపులను మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండేకల్ ఆర్ఎస్ నందు గల రంగస్వామి ఫర్టిలైజర్స్ షాపును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏవో షాపుల్లో నిల్వ ఉన్న యూరియా,డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల స్టాక్‌ను,స్టాక్ రిజిస్టర్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులకు ఎంఆర్పీ ధరకే మందులను అమ్మాలని, గడువు తీరిన ఎరువులు,పురుగు మందులు విక్రయించవద్దని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని స్టాక్ వివరాలు బోర్డుపై ప్రతిరోజూ రాయాలని,నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని షాపు యజమానులను హెచ్చరించారు. నకిలీ ఎరువులు, విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు. మండలంలో ఫర్టిలైజర్ కొరత ఎక్కడా లేదని,ఈ నెలాఖరులో వేరుశనగ విత్తనాలను పంపిణీ చేస్తామని ఆయన తెలియజేశారు. రైతులందరూ కౌలు కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ఫర్టిలైజర్ షాపు యజమానులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి ప్రభుత్వానికి వినతి

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి

ఎమ్మిగనూరు పట్టణంలో ఏపీఎస్ ఆర్టీసీ సమస్యలపై ప్రభుత్వం చర్య తీసుకుని ఐ ఆర్ ప్రకటించాలి వెంటనే పిఆర్సి చేయాలి. ఎమ్మిగనూరు డిపో గేట్ వద్ద నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ ధర్నా

ప్రభుత్వమే ఎలక్ట్రికల్ బస్సులు కొనుగోలు చేయాలి ఆర్టీసీ కార్మికులు తోనే నడపాలి.

ఆన్లైన్ కాల్ డ్రైవరు లను రెగ్యులర్ చేసి ఉద్యోగుల సంఖ్య పెంచాలి.

శ్రీ శక్తి పథకాన్ని నిష్ఠతో అమలు చేస్తున్న డ్రైవర్ కండక్టర్ల ఇబ్బందులను గమనించి బస్సుల సంఖ్య పెంచాలి.

స్థానిక ఏపీఎస్ఆర్టీసీ ఎమ్మిగనూరు డిపోలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఉద్యోగులు రెండవ రోజు గురువారం డిపో ఎదుట ఎన్ ఎం యు ఏ రీజనల్ పబ్లిసిటీ సెక్రటరీ కే . సురేష్ బాబు మరియు డిపో సెక్రటరీ. ముస్తాక్ అహ్మద్ ఆధ్వర్యంలో డిమాండ్ల కార్డులను ప్రదర్శిస్తూ కార్మికులు ఉద్యోగులు భారీ సంఖ్యలో గేటు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రీజనల్ కమిటీ మెంబర్ ఎన్ పి ఎం సాహెబ్ అధ్యక్షత వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేశించి రీజనల్ కమిటీ మెంబర్ సాహెబ్ మరియు నాయకులు. మాట్లాడుతూ ప్రభుత్వం చొరవ తీసుకొని పిఆర్సి కమిటీని నియమించి. ఇంటీరియర్ ఫండ్ (ఐ. ఆర్) ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రైవేట్ శక్తులను ప్రోత్సహించకుండా ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందితోనే నిర్వహించేలా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. శ్రీ శక్తి బస్సులలో జీరో టికెట్ ఇచ్చే విధానం వల్ల కండక్టర్లపై తీవ్రమైన పని భారం పడుతుందని అయినా ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే ఉద్దేశంతో అందరూ కష్టపడి పని చస్తున్నారని , స్త్రీలకు జీరోటికెటు ఇచ్చే విధానాన్ని నిలిపివేసి మిగతా ప్రయాణికులకు టికెట్లు ఇచ్చే విధంగా మార్పులు చేయాలని కోరారు. ప్రభుత్వం చొరవ చేసుకొని సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న నాలుగు డి.ఎ లను డి ఎ అరియర్స్, ఎన్ క్యాష్మెంట్ లను వెంటనే విడుదల చేయాలని కోరారు. శ్రీ శక్తి పథకాన్ని అమలు చేసినప్పటి నుంచి కండక్టర్ డ్రైవర్లు విధిగా ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ప్రయత్నంలో డబల్ డ్యూటీలు చేసి తమ ఆరోగ్యాన్ని క్షీణించేలా చేసుకుంటున్నారని విధి నిర్వహణలో కొంతమంది చనిపోతున్నారని ఈ సందర్భంగా కర్నూలు ఆదోని కోసిగి నాగలదిన్నె పత్తికొండ రూట్లో బస్సుల సంఖ్య పెంచాలని వారు కోరారు. రిటైర్డ్ అయిన, విధి నిర్వహణలో చనిపోయిన సిబ్బంది కుటుంబాలకు చెందాల్సిన సెటిల్మెంట్లను తక్షణమే ఇవ్వాలని కోరారు. ఏపీ పిటిడి ఉద్యోగులను ఈ హెచ్ ఎస్ పరిధి నుండి మినహాయించి గతంలో ఆర్టీసీలో అమలులో ఉన్న నాణ్యమైన వైద్య సదుపాయాన్ని పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. గ్యారేజీలలో పనిచేస్తున్న గ్రేట్ 2 మెకానికులు ఆర్టిజన్లకు 12 ఇయర్స్ ఇంక్రిమెంట్ల విషయంలో కోర్టులో కేసు నడుస్తున్న అప్పటికి యాజమాన్యం ఏకపక్షంగా ఇంక్రిమెంట్లను తగ్గించడం దుర్మార్గమని వారన్నారు. ఏపీఎస్ఆర్టీసీలో అన్ని కేటగిరీలలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయడంతో పాటు అర్హులైన సిబ్బందికి తక్షణమే ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మా న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం, ఏపీఎస్ఆర్టీసీ యాజమాన్యం వెంటనే పరిష్కార దిశగా మార్గాలను చూపి పరిష్కరించాలని లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు ఎస్ ఎం రఫీక్, గ్యారేజీ కార్యదర్శి భాస్కర్, ఎం ఎండి షరీఫ్, రాజ్ కుమార్, ఓంకార్, కేఎ భాష, ఖాజావలి, బజార్ అప్ప, కాసిం, కే. ఎం . కే.రావు, సి ఈరన్న, లక్ష్మన్న, అధిక సంఖ్యలో ఎమ్మిగనూరు డిపో నేషనల్ మద్దూర్ నుంచి అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

గంజహల్లి అగ్రహారం గ్రామాలలో మంచినీటి తీవ్రతను స్పందించిన బుట్ట అధినేత శివ నీలకంఠ

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి

ఎమ్మిగనూరు గంజహల్లి, అగ్రహారం గ్రామాల్లో తీవ్ర మంచినీటి ఎద్దడి నెలకొనడంతో గ్రామ ప్రజలు వేసవి తాపానికి తట్టుకోలేక తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గంజాహల్లి గ్రామానికి చెందిన వడ్ల నరసింహ ఆచారి , దాసన్నగారి రమేష్ అగ్రహారం గ్రామ మాజీ సర్పంచ్ రంగారెడ్డి , వెంకటేష్ , జయరాం , ఎలీషా గారు, మణి గారు, శేఖర్ గారు, రాజు గారు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల సమస్యల పట్ల ఎప్పుడూ అప్రమత్తంగా ఉండే శ్రీమతి బుట్టా రేణుక గారు వెంటనే స్పందిస్తూ ఈ విషయాన్ని ఆమె భర్త,బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల కష్టాలను తెలుసుకున్న వెంటనే స్పందించిన శ్రీ బుట్టా శివ నీలకంఠ మానవతా దృక్పథంతో బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గంజహల్లి, అగ్రహారం గ్రామాలకు మంచినీటి ట్యాంకర్లను ఏర్పాటు చేసి తాగునీటి సరఫరా చేపట్టించారు. దీంతో గ్రామ ప్రజలకు తాత్కాలిక ఉపశమనం లభించింది. ఎండాకాలంలో తాగునీటి కోసం అల్లాడుతున్న సమయంలో తమ సమస్యను వెంటనే పరిష్కరించేందుకు ముందుకొచ్చిన శ్రీమతి బుట్టా రేణుక గారికి, సేవా కార్యక్రమాలతో ప్రజలకు అండగా నిలుస్తున్న బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ గారికి గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యమవుతూ సేవా కార్యక్రమాలు కొనసాగించడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు.

విదేశీ పర్యటన ముగించుకున్న ప్రధాని మోడీ

విదేశీ ప్రతినిధులకు విలువైన కానుకలు అందచేత

న్యూఢిల్లీ, మే 21 : ప్రధాని నరేంద్ర మోడీ ఐదు దేశాల పర్యటనను ముగించుకుని గురువారం భారత్‌కు చేరుకున్నారు. ఈ పర్యటనల నేపథ్యంలో మోడీ ఆయా దేశాల నేతలకు భారత సంస్కృతి ఉట్టిపడేలా పలు కానుకలు అందజేశారు. ఇటలీ అధ్యక్షుడికి పండిట్ భీమ్‌సేన్ జోషి, ఎంఎస్ సుబ్బులక్ష్మి పాటల సీడీలు కలిగిన మార్బుల్ ఇన్‌లే వర్క్ బాక్స్‌ను బహుమతిగా ఇచ్చారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీకి అస్సాంలో ఫేమస్ అయిన ముగా సిల్క్ శాలువాను బహుకరించారు. తెల్లని పాలరాయితో తయారుచేసిన ఈ బాక్స్‌పై లాపిస్ లాజులి, టర్కోయిస్, మాలకైట్, పగడం వంటి రాళ్లను అలంకరించారు. ఈ పెట్టెలోపల భారత శాస్త్రీయ సంగీతంలోని ప్రముఖులైన పండిట్ భీమ్‌సేన్ జోషి, ఎంఎస్ సుబ్బులక్ష్మి పాడిన పాటల సీడీలు ఉన్నాయి. ఇక, మెలోనీకి.. అస్సాంలో 'గోల్డన్ సిల్క్'గా గుర్తింపుపొందిన ముగా సిల్క్ శాలువాను బహుమతిగా ఇచ్చారు. మణిపూర్‌కు చెందిన తిరుయ్ లిలీ సిల్క్ స్కార్ఫ్‌ను కూడా గిఫ్ట్‌గా ఇచ్చారు. నెదర్లాండ్స్ ప్రధాని రాబ్ జెట్టెన్‌కి చేపల ఆకృతితో ఉన్న మధుబని పెయింటింగ్‌ను బహుమతిగా ప్రధాని మోడీ అందజేశారు. ఈ మధుబని పెయింటింగ్ అత్యంత ప్రాచీనమైనది. ఈ పెయింటింగ్ భౌగోళిక గుర్తింపు పొందింది. జానపద కళను ప్రతిబింబించే ఈ పెయింటింగ్‌లు.. భారత్, నేపాల్‌లోని మిథిలా ప్రాంతంలో ఉంటాయి. పండగలు, వివాహాలు, ఆచార వ్యవహారాలు తదితర శుభకార్యాలకు సూచికగా ఈ పెయింటింగ్స్ వేస్తారు. ఈ మధుబని పెయింటింగ్స్‌కు సంబంధించిన మూలాలు భారతీయ పురాణాలు, జానపద కథల్లో ఉన్నాయి. పువ్వులు, పక్షులు, చెట్లు, చేపల వంటి ఆకృతుల ద్వారా దేవతలు, ప్రకృతితోపాటు రోజువారీ జీవిత దృశ్యాల ఈ పెయింటింగ్స్‌లో కనిపిస్తాయి. నెదర్లాండ్స్ ప్రధానికి ఈ కానుక ఇవ్వడం ద్వారా భారతీయ సంస్కృతి, ముఖ్యంగా మిథిలా కళారూపాన్ని పరిచయం చేసినట్లు అయిందనే చర్చ సాగుతోంది.

దేశం కోసం ప్రాణాలర్పించిన మహానేత

- సాంకేతికతను దేశానికి పరిచయం చేసిన రాజీవ్
- రాజీవ్‌కు నివాళి అర్పించిన సిఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, మే 21 : దేశం కోసం ప్రాణాలర్పించిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా సచివాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి సీఎంతో పాటు కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సాంకేతిక విప్లవాన్ని దేశానికి అందించిన గొప్ప దార్శనికుడు అని కొనియాడారు. 'కంప్యూటర్, ఐటీ, టెలికామ్‌లను దేశానికి తీసుకువచ్చింది ఆయనే. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తెచ్చారు. రాహుల్‌గాంధీ కుటుంబం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసింది. తెలంగాణ సమాజం సోనియాగాంధీ కుటుంబానికి ఎంతో రుణపడి ఉంది. సోనియా సాహసోపేత నిర్ణయంతోనే తెలంగాణ సాకారమైంది. మహిళా రిజర్వేషన్ల అమలు బిల్లులో మోడీ సర్కార్ కుయుక్తులు పన్నింది. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు డీలిమిటేషన్‌తో లింక్ పెట్టారు. ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి.. మహిళా బిల్లును ఎన్డీఏ ప్రభుత్వం మళ్లీ పార్లమెంట్‌లో పెట్టాలని సీఎం డిమాండ్ చేశారు. దేశంలో సాంకేతికతను తీసుకొచ్చిన గొప్ప దార్శనికుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. గుర్తు చేసుకుంటారని అన్నారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు తీసుకురావాలన్నారు. తక్షణమే ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేసి లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. 33% తాతల మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఇండియా కూటమి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందన్నారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో రాజకీయాలు చేయాలనుకుంటే సహించేది లేదని

తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

- వేసవి సెలవులతో భక్తుల రాక
- దర్శనానికి 24గంటలకు పైగా సమయం

తిరుమల, మే 21 : వేసవి సెలవుల నేపథ్యంలో తిరుమలలో రద్దీ పెరుగుతోంది. శ్రీవారి దర్శనానికి కనీసం 24 గంటలపైగా సమయం పడుతోంది. శ్రీవారి దర్శనానికి గురువారం కూడా భక్తుల రద్దీ కొనసాగుతోంది. దీంతో భక్తులు వైకుంఠం క్యూ కాంప్లెక్స్2, నారాయణగిరి షెడ్స్

నష్టాల్లో స్టాక్ మార్కెట్ సూచీలు

బలపడిన రూపాయి

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఐటీ, ఎఫ్ఎంసీజీ స్టాక్స్‌పై ఒత్తిడి కారణంగా సూచీలు ప్రభావితమయ్యాయి. ఉదయం లాభాల్లో ట్రేడయిన సూచీలు.. చివరికి నష్టాల్లోకి జారుకున్నాయి. సెన్సెక్స్ 135.03 పాయింట్లు నష్టపోయి 75,183.36 పాయింట్ల వద్ద ముగియగా.. నిఫ్టీ 4.30 పాయింట్ల నష్టంతో 23,654.70 వద్ద స్థిరపడింది. ఆర్‌బీఐ రంగ ప్రవేశంతో డాలరుతో రూపాయి విలువ 63 పైసలు బలపడి 96.23కు చేరుకుంది. ఉదయం 75,732.42 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 75,318.39) లాభాల్లో ప్రారంభమైన సూచీ.. ఇంట్రాడేలో 74,996.78 - 75,945.79 మధ్య కదలాడింది. సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఇండిగో, బీఈఎల్, ట్రెంట్, అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ 104 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 4518 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

బెంబేలెత్తించిన గుజరాత్ బౌలర్లు..

ఓటమితో చెన్నై ఇంటికి..

అహ్మదాబాద్: ఐపీఎల్ 2026లో భాగంగా.. అహ్మదాబాద్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ 89 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 229 పరుగులు చేసింది. అనంతరం 230 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన చెన్నై సూపర్ కింగ్స్ 13.4 ఓవర్లలో కేవలం 140 పరుగులకే ఆలౌటైంది. శివమ్ దూబె (47; 17 బంతుల్లో, 4 ఫోర్లు, 4 సిక్స్‌లు) టాప్ స్కోరర్. మాథ్యూ షార్ట్ (24) ఫర్వాలేదనిపించాడు. సంజు శాంసన్ (0), రుతురాజ్ గైక్వాడ్ (16), ఉర్విల్ పటేల్ (0), కార్తిక్ శర్మ (19), డెవాల్డ్ బ్రెవిస్ (8), అన్షుల్ కాంబోజ్ (19) ఇలా బ్యాటర్లంతా తక్కువ పరుగులకే వెనుదిరిగారు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో మహ్మద్ సిరాజ్, కగిసో రబాడా, రషీద్ ఖాన్ తలో మూడు వికెట్లు తమ ఖాతాలో వేసుకున్నారు. ఈ ఓటమితో చెన్నై టోర్నీ నుంచి నిష్క్రమించింది. అంతకు ముందు గుజరాత్ బ్యాటర్లలో సాయి సుదర్శన్ (84; 53 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లు), శుభ్‌మన్ గిల్ (64; 37 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లు), జోస్ బట్లర్ (57; 27 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లు) హాఫ్ సెంచరీలతో ఆకట్టుకున్నారు. చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లలో ముకేశ్ చౌదరి, స్పెన్సర్ జాన్సన్, అన్షుల్ కాంబోజ్ తలో వికెట్ తీసుకున్నారు.

రోహిత్, కోహ్లీకి ఎప్పుడూ 'కాదు' అని చెప్పొద్దు : రికీ పాంటింగ్

భారత స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్టులు, అంతర్జాతీయ టీ20లకు గుడ్ బై చెప్పి వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నారు. వీరిద్దరూ 2027 ప్రపంచ కప్ వరకు ఆడాలనుకుంటున్నారు. ప్రస్తుతం ఐపీఎల్ 2026లో కోహ్లీ అదరగొడుతున్నాడు. రోహిత్ గాయంతో ఇబ్బంది పడుతున్నా ఫర్వాలేదనిపిస్తున్నాడు. అయితే, వారి వన్డే భవిష్యత్తుపై ప్రస్తుతం ఊహాగానాలు నడుస్తున్నాయి. వరల్డ్ కప్‌లో వీరికి అవకాశం కల్పిస్తారా? లేక పక్కన పెడతారా? ఇప్పుడే ఏం చెప్పలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో రో-కో వన్డే భవిష్యత్‌పై ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు, పంజాబ్ కింగ్స్ కోచ్ రికీ పాంటింగ్ మాట్లాడాడు. రోహిత్, కోహ్లీ ఛాంపియన్లని, వారిని తక్కువ అంచనా వేయొద్దన్నాడు. వారిని తప్పకుండా ప్రపంచ కప్ జట్టులోకి తీసుకోవాలన్నాడు. "రో-కో కెరీర్‌ను ముందుకు నడిపిస్తూ వన్డే ప్రపంచ కప్ ఆడటానికి ప్రయత్నిస్తున్నారు. ఛాంపియన్ ఆటగాళ్ల గురించి నేను ఎప్పుడూ చెప్పే ఒక విషయం ఏమిటంటే వారికి ఎప్పుడూ 'కాదు' అని చెప్పకూడదు. వారిని ఎప్పుడూ తక్కువ అంచనా వేయకూడదు. ఈ ఐపీఎల్ విరాట్ మరోసారి రాణిస్తుండటమే అందుకు మంచి ఉదాహరణ. అతను ఒకప్పుడు ఆడినంతగా అంతర్జాతీయ క్రికెట్ ఆడకపోయినా ఆ పట్టుదల, గెలవాలనే తపన ఇప్పటికీ ఉన్నాయి. రోహిత్ శర్మ ఫిట్‌గా ఉన్నాడు. గత 10, 12 ఏళ్లలో ఎప్పుడూ చూడనంత ఫిట్‌నెస్‌తో ఈ ఐపీఎల్‌లో ఆడుతున్నాడు. మరింత ముందుకు సాగి తమను తాము అత్యుత్తమ ఆటగాళ్లుగా తీర్చిదిద్దుకోవాలనే ఆ అభిరుచి ఆ ఆటగాళ్లలో ఇంకా ఉంది. అందుకే వారికి నో చెప్పకూడదు" అని పాంటింగ్ పేర్కొన్నాడు. జూన్‌లో అఫ్గానిస్థాన్‌తో జరిగే మూడు వన్డేల సిరీస్‌కు రోహిత్, కోహ్లీ ఎంపికయ్యారు. కాకపోతే గాయంతో బాధపడుతున్న హిట్‌మ్యాన్ ఫిట్‌నెస్ నిరూపించుకుంటేనే బరిలోకి దిగుతాడు.

నా సేవలకు గుర్తింపు దక్కడం లేదు: గుత్తా జ్వాల

భారత బ్యాడ్మింటన్ వ్యవస్థపై మాజీ డబుల్స్ స్టార్ గుత్తా జ్వాల తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆటగాళ్ల అభివృద్ధిలో గుత్తాధిపత్యం, పక్షపాతం, దీర్ఘకాలిక దృష్టి లోపం ఉన్నాయని ఆమె ఆరోపించారు. దేశంలో బ్యాడ్మింటన్ అభివృద్ధి కోసం తాను చేసిన సేవలకు గుర్తింపు దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన అకాడమీ ద్వారా క్షేత్రస్థాయిలో సేవలందించేందుకు అధికారులను పదేపదే సంప్రదించినప్పటికీ చాలావరకు పట్టించుకోలేదని ఆరోపించారు. "ఈ వ్యవస్థ మొత్తం అస్తవ్యస్తంగా ఉంది. ఇక్కడ పూర్తిగా గుత్తాధిపత్యం నడుస్తోంది. ఒకే వ్యక్తి అన్ని నిర్ణయిస్తాడు. నాకు కూడా ఒక అకాడమీ ఉందని నాలుగేళ్లుగా చెబుతున్నా. హైదరాబాద్‌లోని నా అకాడమీ దేశంలోనే అతిపెద్ద వాటిలో ఒకటి. 50,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో 14 కోర్టులు ఉన్నాయి, ఇదంతా నేనే స్వయంగా నిర్మించుకున్నాను. అయినా సరే నాకు ఎటువంటి మద్దతు లభించడం లేదు. నాకు అండర్-19 లేదా సీనియర్ క్యాంపులు వద్దు. అండర్-13 లేదా అండర్-15 ఆటగాళ్లను ఇవ్వండి. పిల్లలు బాగా ఆడతారు. తర్వాత వారు దేశానికి ప్రాతినిధ్యం వహిస్తారు. నేను ముక్కుసూటిగా మాట్లాడతా. దీంతో నా అకాడమీలో శిక్షణ పొందిన ప్రతి ఒక్కరూ తిరుగుబాటుదారులుగా తయారవుతారని ముద్ర వేస్తున్నారు" అని విమర్శించారు.

మారుతీ సుజుకీ ధరల షాక్..

రూ.30వేల వరకు పెంపు

న్యూఢిల్లీ: ప్రముఖ కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ వినియోగదారులకు షాక్ ఇచ్చింది. అన్ని మోడళ్లపై రూ.30వేల వరకు ధరలు పెంచుతున్నట్లు గురువారం ప్రకటించింది. జూన్ నుంచి ఈ పెంపు చేపట్టనున్నట్లు వెల్లడించింది. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని వెల్లడించింది. గడిచిన కొన్ని నెలలుగా ఖర్చుల ప్రభావాన్ని తగ్గించడానికి కంపెనీ ప్రయత్నాలు చేస్తూనే ఉందని, అనివార్య పరిస్థితుల్లో వినియోగదారులపై అధిక ప్రభావం పడకుండా ఆ భారాన్ని బదిలీ చేయాల్సి వస్తోందని ఓ ప్రకటనలో వెల్లడించింది. మారుతీ సుజుకీ ప్రస్తుతం ఎస్-ప్రెస్సో వంటి ఎంట్రీలెవల్ మోడళ్ల నుంచి ప్రీమియం యుటిలిటీ వెహికల్ అయిన ఇన్విక్టో వరకు వివిధ మోడళ్లను విక్రయిస్తోంది. వీటి ధరలు రూ.3.49 లక్షల నుంచి ప్రారంభమై రూ.28.7 లక్షల వరకు ఉన్నాయి. గతేడాది సెప్టెంబర్‌లో జీఎస్టీ 2.0 నిర్ణయం కారణంగా ఆయా కార్ల ధరలు భారీగా తగ్గాయి. ఎస్-ప్రెస్సో రూ.1.29 లక్షలు, ఆల్టో కే10పై రూ.1.07 లక్షలు, సెలిరియో రూ.94వేలు, వ్యాగనార్‌పై రూ.79 వేల చొప్పున తగ్గాయి. తాజా పెంపు నిర్ణయంతో వాటి ధరలు గరిష్ఠంగా రూ.30వేల వరకు పెరగనున్నాయి.

11 వేల కోట్లతో జెప్టో ఐపీఓ..

త్వరలో వచ్చేందుకు సన్నాహాలు

ప్రముఖ క్విక్ కామర్స్ సంస్థ జెప్టో తొలి పబ్లిక్ ఆఫర్‌కు వచ్చేందుకు సిద్ధమవుతోంది. జులైలో రూ.11 వేల కోట్లను మార్కెట్ నుంచి సమీకరించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. జులై 31లోపు పబ్లిక్ ఇష్యూకు రావాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకు అవసరమైన అప్‌డేటేడ్ ముసాయిదా పత్రాలను సెబీకి సమర్పించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఐపీఓకు వచ్చేందుకు కాన్ఫిడెన్షియల్ రూట్‌లో గతేడాది డిసెంబర్‌లో సెబీకి ముసాయిదా పత్రాలను జెప్టో సమర్పించింది. దీనివల్ల పోటీదారులకు మేలు చేకూర్చే సున్నిత సమాచారమేది బయటకు రాదు. ఐపీఓ దరఖాస్తు చేసుకున్నా తర్వాత ఏమైనా అభ్యంతరాలుంటే సెబీ తెలియజేస్తుంది. అందుకు అవసరమైన పత్రాలను మరోసారి కంపెనీ సమర్పించాల్సి ఉంటుంది. కాగా ఇప్పటికే జెప్టోకు ప్రత్యర్థులైన బ్లింకిట్ మాతృ సంస్థ ఎటర్నల్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ పేరెంట్ కంపెనీ స్విగ్గీ స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టయ్యాయి. 2020లో అదిత్‌పలిచా, కైవల్య వోహ్రా తొలుత కిరాణాకార్ట్ పేరుతో జెప్టోను స్థాపించారు. 45 నిమిషాల్లో డెలివరీ సేవలకు శ్రీకారం చుట్టారు. తర్వాత సొంతంగా డార్క్ స్టోర్లు ఏర్పాటు చేసుకుని 10 నిమిషాల్లో డెలివరీ సేవలను ప్రారంభించారు. అదే తర్వాతి కాలంలో జెప్టోగా మారింది. తొలుత ముంబయిలో ఈ సేవలను ప్రారంభించారు. తర్వాత దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన నగరాలకు విస్తరించారు. క్విక్‌కామర్స్ సెగ్మెంట్‌లో అత్యధిక డార్క్ స్టోర్‌లు ఉన్న సంస్థగా జెప్టో నిలిచింది. దేశంలోని 61 నగరాల్లో 1225 డార్క్ స్టోర్లు ఉన్నట్లు ఇటీవల బ్రోకరేజీ సంస్థ బెర్న్‌స్టైయిన్ సంస్థ పేర్కొంది. నగరాల్లో సగటున 21 స్టోర్లను జెప్టో నిర్వహిస్తుండగా.. పోటీ సంస్థలు 9 మాత్రమే నిర్వహిస్తున్నాయి.

ఈ ఏడాది లేఆఫ్‌లు లేనట్లే..

ఆ ఉద్యోగులకు మెటా ఇచ్చే ప్యాకేజీ ఇదే..!

కృత్రిమ మేధను విస్తృతంగా వినియోగంలోకి తెస్తున్న టెక్ కంపెనీలు వేలాదిమంది ఉద్యోగులకు లేఆఫ్‌లు ప్రకటిస్తున్నాయి. ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా తన వర్క్‌ఫోర్స్‌లో 10 శాతం మందిని తొలగించే ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించింది. ఈ ఏడాదిలో మరికొంతమందిని తొలగించే అవకాశాలున్నాయని వార్తలు వచ్చాయి. అయితే ఈ ఏడాది మరిన్ని లేఆఫ్‌లు ఉండకపోవచ్చని ఉద్యోగులకు పంపిన మెయిల్‌లో సీఈఓ జుకర్‌బర్గ్ (మ్ఖితీన్గ బఎ్ఎవతీఎవతీస్త) వెల్లడించారు. "విజయం దానంతట అది వచ్చేది కాదు. ఏఐ మన జీవితంలో అత్యంత ప్రభావాన్ని చూపించే సాంకేతికత. ఆ టెక్నాలజీని వేగంగా అందిపుచ్చుకునే సంస్థలే తర్వాత తరానికి ఒక మార్గం చూపిస్తాయి. ఈ కంపెనీ అభివృద్ధిలో భాగమైన వారికి గుడ్‌బై చెప్పడం ఎప్పుడూ బాధించే విషయమే. అది నేను అనుభవిస్తున్నాను" అని పేర్కొన్నారు. ఐరోపా, అమెరికా, సింగపూర్‌లలో కొందరు ఉద్యోగులకు 'ఇంటి నుంచి పని' చేసే అవకాశం కల్పించి.. అంతలోనే ఉద్యోగం నుంచి తొలగిస్తున్నట్లు 'ఇ-మెయిల్' ద్వారా సమాచారాన్ని మెటా పంపింది. అదే సమయంలో వారికి ఎంతమేర ప్యాకేజీ ఇస్తున్నారన్న దానిపైనా చర్చ మొదలైంది. అమెరికా వరకు చూస్తే.. లేఆఫ్ అయిన ఉద్యోగికి 16 వారాలకు సమానమైన బేస్ పేతో పాటు ఉద్యోగంలో కొనసాగిన ప్రతి ఏడాదికి రెండు వారాల వేతనాన్ని అందిస్తారని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఆ ఉద్యోగితో పాటు ఆ కుటుంబానికి 18 నెలల హెల్త్‌కేర్ కవరేజ్ అందుతుంది. అమెరికా వెలుపల ఉద్యోగం కోల్పోయిన వారికి అటూఇటూగా ఇలాగే చెల్లించనున్నారు.

కింగ్ 100

కింగ్ అక్కినేని నాగార్జున గత మూడున్నర దశాబ్దాలుగా సినీ అభిమానులను అలరిస్తున్నారు. విభిన్నమైన సినిమాలు, విభిన్నమైన పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. మారుతున్న ట్రెండ్‌కు అనుగుణంగా తనను తాను అప్‌డేట్ చేసుకుంటూ.. న్యూ ఏజ్ ఫిలిం మేకర్స్, కొత్త కథలతో ముందుకు సాగుతూ తన స్టార్‌డమ్‌ను నిలబెట్టుకున్నారు. నటుడిగానే కాదు, నిర్మాతగా కూడా ఇండస్ట్రీకి సేవలు అందిస్తున్నారు. టాలీవుడ్ నాలుగు పిల్లర్స్ లో ఒకరిగా నిలిచిన నాగ్.. తన కెరీర్ లో మైలురాయి 100వ సినిమాకి చేరువయ్యారు.

నాగార్జున 100వ సినిమాని ప్రస్తుతానికి 'కింగ్ 100' పేరుతో పిలుచుకుంటున్నారు. అదే వర్కింగ్ టైటిల్ తో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కోలీవుడ్ డైరెక్టర్ రా. కార్తీక్ దర్శకత్వంలో ఈ ప్రతిష్టాత్మక చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇది పవర్ ఫుల్ యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్ కలబోసిన సినిమా అని నాగార్జున గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఇప్పటి వరకూ నాగ్ చేసిన సినిమాలన్నిటికంటే ఇది ప్రత్యేకంగా ఉండేలా ప్లాన్ చేస్తున్నారని సమాచారం. కథ, ట్రీట్మెంట్, క్యారెక్టర్స్.. అన్నీ కొత్తగా ఉంటాయని, అందర్నీ ఆశ్చర్యపరిచేలా ఈ ప్రాజెక్ట్ ఉండబోతుందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో నాగార్జున తాజాగా ఈ సినిమాకి సంబంధించిన అప్డేట్ అందించారు.

నాగార్జున బుధవారం శిర్డీ సాయిబాబాను దర్శించుకున్నారు. సాయిబాబా సమాధిని దర్శించుకుని, గురుస్థాన్, ద్వారకామాయి ప్రాంతాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. సాయిబాబా సంస్థాన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి గోరక్ష గడిల్కర్ నాగార్జునకి శాలువా కప్పి సాయిబాబా విగ్రహం అందజేశారు. ఆయనతో పాటుగా 'శిరిడి సాయి' నిర్మాత మహేందర్ రెడ్డి కూడా ఉన్నారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. కొత్త సంవత్సరంలో తన 100వ సినిమా షూటింగ్ జరుగుతుందని తెలిపారు.

'కింగ్ 100' సినిమాలో కథ ప్రకారం మూడు కథానాయిక పాత్రలు ఉంటాయని టాక్ వినిపిస్తోంది. అందులో సీనియర్ నటి టబు, స్వీటీ అనుష్క శెట్టి, సుస్మితా భట్ లను హీరోయిన్లుగా ఎంపిక చేశారని చాలా రోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. అన్నపూర? స్టూడియోస్ సమర్పణలో మనం ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై నాగార్జున స్వయంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దీనికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం సమకూరుస్తారని సమాచారం.

దేవుడా.. ఓ మంచి దేవుడా..

ఎన్నిసార్లు చూసిన బోర్ కొట్టని సినిమాలలో ' నువ్వు నాకు నచ్చావ్ !' ఒకటి. రెండున్నర దశాబ్దాల క్రితం రిలీజైన ఈ కామెడీ చిత్రం.. కల్ట్ క్లాసిక్ గా, ప్రేక్షకుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయింది. ఇన్నేళ్ల తర్వాత కూడా టీవీల్లో టెలికాస్ట్ ప్రతీసారి డీసెంట్ టీఆర్పీ వస్తుందంటే.. ఈ సినిమాకి ఫ్యామిలీ ఆడియన్స్ లో ఉన్న కల్ట్ ఫాలోయింగ్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. అలాంటి చిత్రాన్ని మరోసారి అత్యాధునిక హంగులతో బిగ్ స్క్రీన్ మీదకు తీసుకొచ్చారు. కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ జనవరి 1న రీ-రిలీజ్ చేశారు.

విక్టరీ వెంకటేష్ హీరోగా విజయ్ భాస్కర్ దర్శకత్వంలో 'నువ్వు నాకు నచ్చావ్' సినిమా తెరకెక్కింది. స్రవంతి రవికిషోర్ నిర్మించిన ఈ చిత్రానికి త్రివిక్రమ్ శ్రీనివాస్ కథ - మాటలు అందించారు. ఇందులో ఆర్తి అగర్వాల్ హీరోయిన్ గా నటించగా.. ప్రకాష్ రాజ్, చంద్రమోహన్, సుహాసిని, సునీల్, బ్రహ్మానందం, ఎంఎస్ నారాయణ, పృథ్వీ, ఆశా షైనీ తదితరులు ఇతర పాత్రలు పోషించారు. వెంకీ కామెడీ టైమింగ్, త్రివిక్రమ్ మార్క్ పంచ్ డైలాగులు, కామెడీ సన్నివేశాలు, కోటి పాటలు ఈ సినిమాలో హైలైట్ గా నిలిచాయి.

సినిమాలో ప్రకాష్ రాజ్ ఫ్యామిలీ అంతా కలిసి భోజనానికి కూర్చొన్న సమయంలో, దేవుడిపై వెంకటేష్ ప్రార్థన సీన్.. ఆ తర్వాత "దేవుడా ఓ మంచి దేవుడా" అంటూ ప్రకాష్ రాజ్ అమ్మపై చదివే కవిత ఎవర్ గ్రీన్ అనే చెప్పాలి. థియేటర్లలో ఈ సన్నివేశానికి ప్రేక్షకులు పగలబడి నవ్వారు. ఇప్పటికీ ఆ సీన్ గుర్తొస్తే ఎవరికైనా వెంటనే నవ్వొచ్చేస్తుంది. సినిమాలో అంతలా పేలిన ఆ ఒక్క సన్నివేశాన్ని పూర్తి చేయడానికి దర్శకుడు విజయ్ భాస్కర్ కి ఏకంగా ఐదు నెలల సమయం పట్టిందట. ఈ విషయాన్ని ఆయన ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు.

హీరోయిన్ తండ్రి పాత్ర కోసం సీనియర్ నటుడు నాజర్ అయితే బాగుంటుందని విజయ్ భాస్కర్ భావించారట. కానీ నిర్మాత స్రవంతి రవికిషోర్ మాత్రం ప్రకాష్ రాజ్ ను తీసుకోవాలని సూచించారట. కానీ అదే సమయంలో టాలీవుడ్ లో ప్రకాష్ రాజ్ పై బ్యాన్ విధించారు. దాంతో ముందుగా ఆయన లేని సన్నివేశాలను తీయాలని నిర?యించుకున్నారట. ప్రకాష్ రాజ్ పై నిషేధం ఎత్తేసిన వెంటనే ఆయనకు సంబంధించిన సీన్స్ పూర్తి చేశారట. వెంకటేష్ ప్రార్థన చేసే డైనింగ్ టేబుల్ సన్నివేశం తీసే సమయానికి అందరి డేట్స్ ఒకేసారి దొరకలేదట. ఆర్టిస్టుల డేట్స్ దొరికితే కెమెరామెన్ వేరే సినిమాలతో బిజీగా ఉండేవారట. దీంతో అందుబాటులో ఉన్న యాక్టర్స్ తో క్లోజప్ షాట్స్ తీసుకుంటూ వచ్చి, ఐదు నెలలకి ఆ సీన్ ని పూర్తి చేశారట. "ఆ సీన్ ని ఐదుసార్లు తీశాం. మూడు షెడ్యూల్స్ లో షూట్ చేయాల్సి వచ్చింది. ఆర్తి అగర్వాల్ యూఎస్ వెళ్లిపోవాల్సి వస్తే, ముందుగా ఆమె షాట్స్ తీశాం. అప్పుడు ప్రకాష్ రాజ్ కి ఫిలిం ఛాంబర్ తో ఇష్యూ నడుస్తోంది. అది క్లియర్ అయిన తర్వాత ఆయనతో షూట్ చేశాం. సునీల్ బిజీగా ఉండటంతో, అతనికి సంబంధించిన పార్ట్ ని ఇంకోసారి చిత్రీకరించాం. వెంకటేష్ - ఎంఎస్ నారాయణ కాంబో సీన్స్ ఒకసారి చేశాం. ఇలా ఐదు సార్లు ఇద్దరు కెమెరామెన్లతో షూట్ చేశాం. ఆ ఒక్క సీన్ కి దాదాపు 5 నెలలు పట్టింది.

రెట్టింపు వినోదం

రవితేజ హీరోగా కిషోర్ తిరుమల దర్శకత్వంలో సుధాకర్ చెరుకూరి ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. ఈ సంక్రాంతికి అదుతేమైన వినోదాన్ని అందించడానికి ఈ సినిమా సిద్ధంగా ఉంది. ఆషికా రంగనాథ్, డింపుల్ హయతి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు సినిమాపై మ్యాసివ్ బజ్‌ను సృష్టించాయి. తాజాగా మేకర్స్ మరో బిగ్ అప్డేట్ ఇచ్చారు. ఈ సినిమా నుంచి 'వామ్మో వాయ్యో' సాంగ్‌ను ఈనెల 2న వరంగల్‌లో నిర్వహిస్తున్న గ్రాండ్ ఈవెంట్‌లో లాంచ్ చేయనున్నారు.సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో రవితేజ మాస్ ఎనర్జీ అదిరిపోయింది. రవితేజ, ఆషికా రంగనాథ్, డింపుల్ హయతి కలర్‌ఫుల్ అవుట్ ఫిట్స్‌లో మాస్ అండ్ స్టైలిష్‌గా డాన్స్ చేస్తూ కనిపించిన ఈ పోస్టర్ ఫర్‌ఫెక్ట్ ఫెస్టివల్ వైబ్‌ని సెట్ చేసింది. సాంగ్ ప్రోమో అదిరిపోయింది. ఫస్ట్ బీట్ నుంచే పండుగ జోష్‌ను తెరపైకి తీసుకొచ్చింది. రవితేజ తన ట్రేడ్‌మార్క్ ఎనర్జీ, స్వాగ్‌తో మెస్మరైజ్ చేశారు. ఆషికా రంగనాథ్, డింపుల్ గ్లామర్‌తో పాటు గ్రేస్‌ఫుల్ డాన్స్ మూమెంట్స్‌తో అలరించారు. మాస్ ఆడియెన్స్‌ను ఆకట్టుకునే హుక్ స్టెప్స్, గ్రాండ్ విజువల్స్‌తో థియేటర్‌లో ఈ పాట అందర్నీ అలరించనుంది.

మరోసారి నిరూపించారు

కేఎల్ దామోదర్ ప్రసాద్ సమర్పణలో పోతుల హేమ వెంకటేశ్వరరావు నిర్మించిన చిత్రం 'ఈషా'. ఈ చిత్రంలో త్రిగుణ్, హెబ్బా పటేల్, అఖిల్ రాజ్, సిరి హన్మంత్, పృథ్వీరాజ్ తదితరులు కీలక పాత్రల్ని పోషించారు. ప్రస్తుతం ఈ మూవీ థియేటర్లలో సక్సెస్‌ఫుల్‌గా దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి నిర్మాత సురేష్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'మా దాముని ఫిల్మ్ ఛాంబర్ పనులు చూసుకోమని ఇటు సైడ్ పంపించాం. ఆ బాధ్యతలన్నీ కూడా దాము ఎంతో సమర్థవంతంగా చూసుకుంటున్నారు. మళ్లీ ఇలా ఆయన 'ఈషా'తో ఆడియెన్స్ ముందుకు రావడం ఆనందంగా ఉంది. ఆడియెన్స్ ముందుకు తీసుకువచ్చి హిట్ చేసిన బన్నీ వాస్, నంది వంశిపాటికి కంగ్రాట్స్. నిజాయితీతో సినిమా తీస్తే హిట్ చేస్తామని ఆడియెన్స్ మరోసారి నిరూపించారు. చిన్నసినిమా, పెద్ద సినిమా అనేది ఉండదు. కంటెంట్ బాగుంటే సినిమా ఆడుతుంది. కంటెంట్ ఉన్న చిత్రాలనే ఆడియెన్స్ చూస్తారు. ఆడియెన్స్ పెట్టే డబ్బులు, వెచ్చించే సమయానికి తగ్గ కంటెంట్‌ను మనం ఇస్తున్నామా? లేదా? అన్నది చూసుకోవాలి. దాముకి హిట్ రావడం ఆనందంగా ఉంది' అని అన్నారు. 'బన్నీ వాస్, వంశీలకు దిష్టి తీయాలి. పిలిచిన వెంటనే వచ్చిన నా స్నేహితులు సురేష్, అశోక్‌లకు థ్యాంక్స్. అల్లు అరవింద్ ఇచ్చే ప్రోత్సాహాన్ని ఎప్పటికీ మర్చిపోలేను. ఈ ఏడాదిలో చిన్న చిత్రాలుగా వచ్చి హిట్టు కొట్టిన వారిని పిలవాలని అనుకున్నాను. అసలు సినిమాల్లో చిన్నా, పెద్ద అన్నది లేదు. ఏది ఆడితే అది పెద్ద సినిమా.

ఫస్ట్ లుక్

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్' అనే భారీ యాక్షన్ మూవీ తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఇదొక కాపీ డ్రామా. ఇందులో ప్రభాస్ ఒక పోలీసాఫీసర్ గా కనిపించనున్నారు. ఆయనకు జోడీగా త్రిప్తి దిమ్రి హీరోయిన్ గా నటిస్తోంది. ఇటీవలే పూజా కార్యక్రమాలతో ఈ మూవీ ప్రారంభమైంది. ప్రభాస్ బర్త్ డే స్పెషల్ గా రిలీజ్ చేసిన 'స్పిరిట్ - వన్ బ్యాడ్ హ్యాబిట్' ప్రోమో ఆకట్టుకుంది. 2026 న్యూ ఇయర కానుకగా తాజాగా ఫస్ట్ పోస్టర్ ను విడుదల చేశారు. "ఇండియన్ సినిమా.... మీ అజానుబాహుడిని చూడు" అంటూ సందీప్ రెడ్డి వంగా 'స్పిరిట్' ఫస్ట్ పోస్టర్ ను సోషల్ మీడియాలో లాంచ్ చేశారు. ఇది వంగా మార్క్ ఫస్ట్ లుక్. ఇందులో ప్రభాస్ ఇంతకముందెన్నడూ చూడని సరికొత్త లుక్ లో సర్ప్రైజ్ చేశారు. లాంగ్ హెయిర్, గుబురు గడ్డంతో నల్ల కళ్లద్దాలు పెట్టుకొని రెబల్ గా కనిపిస్తున్నారు. నోట్లో సిగరెట్ పెట్టుకొని, ఒక చేతిలో మందు గ్లాస్ పట్టుకొని నిబడితే.. ఎదురుగ ఉన్న త్రిప్తి దిమ్రి లైటర్ వెలిగిస్తూ కనిపించింది. వైట్ ప్యాంటు వేసుకొని, షర్ట్ లేకుండా ప్రభాస్ బ్యాక్ సైడ్ లుక్ ని మాత్రమే చూపించారు. అతడి ఒంటి నిండా గాయాలు, గాయాలకు కట్టిన కట్లు చూస్తుంటే.. 'స్పిరిట్'లో ప్రభాస్ ఎంత వైల్డ్ గా ఉండబోతున్నారనేది తెలుస్తోంది. ఈ ఇంటెన్స్ పోస్టర్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది.

కచ్చితంగా 'యానిమల్'లో రణబీర్ కపూర్ పాత్రకు మించి ప్రభాస్ క్యారక్టర్ ఉంటుందని అభిమానులు భావిస్తున్నారు. ఇదే లుక్ తో బాక్సాఫీస్ ను తగలబెట్టబోతున్నారని కామెంట్స్ చేస్తున్నారు. 'స్పిరిట్' చిత్రాన్ని టి-సిరీస్, భద్రకాళి పిక్చర్స్ బ్యానర్లపై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.

ఆసక్తికర వ్యాఖ్య



విజయం సాధించి ఎదిగితే తాను వారికి దొరకనేమోననే భయంతో కొంతమంది 'రాజాసాబ్' చిత్రం ఫ్లాప్ అవ్వాలని కోరుకుంటున్నట్లుందని ప్రముఖ దర్శకుడు మారుతి అన్నారు. ప్రభాస్, మాళవిక మోహనన్ ప్రధాన పాత్రల్లో మారుతి దర్శకత్వంలో, టీజీ విశ్వప్రసాద్, ఇషాన్ సక్సేనా నిర్మించిన చిత్రం 'రాజాసాబ్'. ఈ సినిమా జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రచారంలో భాగంగా మారుతి ఒక ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

మీరు విజయం సాధించకూడదని, ఈ సినిమాకు ఆదరణ రాకూడదని కొందరు కోరుకుంటున్నారని, వాళ్ళు ఎందుకు అలా ఆలోచిస్తున్నారని మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. దానికి మారుతి సమాధానమిస్తూ, తాను ఎదిగితే బిజీ అయిపోతానని కొందరు అలా భావిస్తుండవచ్చని అన్నారు. ఎవరిష్టం వచ్చినట్లు వాళ్లు కోరుకుంటారని, పక్కింటి వాళ్లు కారు కొనుక్కుంటే దానికి ఏదైనా అవ్వాలని కోరుకునే వాళ్లు ఉంటారని పేర్కొన్నారు.

ఈర్ష్య, అసూయ మానవ నైజమని మారుతి అన్నారు. తాను విజయం సాధించి ఎదిగితే వాళ్లకు దొరకనేమో అనే భయంతో వారు అలా అనుకొని ఉంటారని అన్నారు. ఇప్పుడు తాను చిన్న సినిమా ఈవెంట్లకు వెళుతున్నానని, ఒకవేళ తనకు భారీ సక్సెస్ వస్తే అలా రానేమో అని వాళ్ళకు భయం ఉండవచ్చని అన్నారు. వాళ్లు అసూయ వల్ల అలా అనుకుంటున్నారని, కానీ తాను మాత్రం అలా ఆలోచించడం లేదని పేర్కొన్నారు. తాను భారీ విజయం సాధిస్తే కథ చెప్పడానికి వెళితే పట్టించుకోనేమోనని భావిస్తున్నారని అన్నారు. సినిమా ఫెయిల్ అయితేనే తాను వారి వైపు చూస్తానని వారు అనుకుంటున్నట్లుగా ఉందని అన్నారు. ఎప్పుడూ స్టార్ డమ్ శాశ్వతమని తాను అనుకోనని మారుతి స్పష్టం చేశారు.

ఆసక్తికర వ్యాఖ్యలు

బాలీవుడ్ సూపర్ స్టార్ హృతిక్ రోషన్ తన చేతికున్న అదనపు బొటనవేలు (డబుల్ థంబ్) గురించి తాజాగా ఓ ఆసక్తికరమైన, సరదా వ్యాఖ్య చేశారు. తన చేతులతో పరిపూర్ణ 'హార్ట్ షేప్' (లవ్ సింబల్) ఎందుకు పెట్టలేకపోతున్నారో వివరిస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. ఇది తనకు సంబంధించిన 'బిగ్ రెవలేషన్' (పెద్ద విషయం బయటపెట్టడం) అంటూ చమత్కరించారు.

2025 సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో హృతిక్ తన గర్ల్ ఫ్రెండ్ సబా ఆజాద్‌తో కలిసి ఉన్న ఫొటోలను షేర్ చేశారు. ఇందులో వారిద్దరి నీడలు మాత్రమే కనిపిస్తున్నాయి. ఈ సందర్భంగా ఆయన రాస్తూ.. "హ్యాపీ షాడోస్ మాతో పాటు డ్యాన్స్ చేస్తున్నాయి. 2025 చాలా సంతోషంగా ముగుస్తోంది. నా అభిమానులందరికీ ప్రేమను పంచుతున్నా. రాబోయే కొత్త సంవత్సరాన్ని మీకే అంకితం చేస్తున్నా" అని పేర్కొన్నారు. ఇదే పోస్టులో చివరగా ఓ ఆసక్తికర విషయాన్ని ప్రస్తావించారు. "నా చేతులతో హార్ట్ సింబల్ సరిగ్గా పెట్టలేకపోవడం అనేది.. నాకు ఒకే చేతికి రెండు బొటనవేళ్లు (డబుల్ థంబ్) ఉండడం వల్ల నేను చేయలేని రెండో పని మాత్రమే" అంటూ ఫన్నీగా రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. కాగా, గత కొన్ని వారాలుగా హృతిక్ రోషన్ తన కజిన్ వివాహ వేడుకల్లో సందడి చేస్తున్నారు. సబా ఆజాద్, తన ఇద్దరు కుమారులు హృహాన్, హృదాన్‌లతో కలిసి ఆయన పెళ్లిలో పాల్గొన్నారు. అక్కడి సంగీత్ వేడుకలో తన కొడుకులతో కలిసి 'ఓ హెూ హెూ హెూ' పాటకు హృతిక్ వేసిన డ్యాన్స్ వీడియో విపరీతంగా ఆకట్టుకుంది. ఈ వీడియోను చూసిన హృతిక్ తల్లి పింకీ రోషన్.. తన కొడుకు, మనవళ్లు కలిసి డ్యాన్స్ చేయడం చూసి చాలా ఆనందంగా ఉందంటూ ఎమోషనల్ పోస్ట్ చేశారు. పిల్లలను సంస్కారవంతంగా పెంచారంటూ వారి తల్లి సుసాన్‌ను కూడా ఆమె ప్రశంసించారు.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.